News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :329 | ఖమ్మం | సోమవారం,జనవరి 8, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తెలంగాణలో 33 జిల్లాల పునరేకీకరణ దిశగా సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన...?

గతంలో తెలంగాణలో 10 జిల్లాలు

వాటిని విభజించి 33 జిల్లాలు చేసిన గత ప్రభుత్వం

వాటి సంఖ్యను తగ్గించడంపై రేవంత్ దృష్టి!

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం



సీకే న్యూస్ హైదరాబాద్ :తెలంగాణలో గత ప్రభుత్వం 10 జిల్లాలను విభజించి మొత్తం 33 జిల్లాలను ఏర్పాటు చేయడం తెలిసిందే. పరిపాలనా సౌలభ్యం పేరిట నాడు కేసీఆర్ సర్కారు ఆ మేరకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఇప్పుడు ప్రభుత్వం మారింది. కొత్త సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు వెళుతున్నారు. తాజాగా, ఆయన జిల్లాల పునరేకీకరణ

వివరాలు 2లో..

## విద్యుత్ రంగాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసింది



సీకే న్యూస్ హైదరాబాద్ :విద్యుత్ రంగాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. విద్యుత్, ఇరిగేషన్ శాఖలపై అధికారులతో సమీక్ష నిర్వహించామని చెప్పారు. కాళే శ్వరం ప్రాజెక్టు పరిస్థితి ఏంటో ప్రజలకు చూపించామన్నారు. మిషన్ భగీరథపై సమీక్షలు జరుగుతున్నాయన్నారు. ఆరు గ్యారంటీల్లో రెండు ఇప్పటికే అమల్లోకి తీసుకొచ్చామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

# సంకెళ్లను తెంచి .. స్వేచ్ఛను పంచి..

## నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చింది

- ఈ నెల రోజుల పాలన సంతృప్తినిచ్చిందన్న రేవంత్‌రెడ్డి
- అన్నగా నేనున్నానని హామీ ఇస్తూ జరిగిన ఈ నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతినిచ్చిందన్న సీఎం
- నెల రోజుల పాలన బాధ్యతగా సాగిందన్న రేవంత్

సీకే న్యూస్ హైదరాబాద్ :తెలంగాణలో హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అధికారం చేపట్టింది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించి నెల రోజులు పూర్తయింది. ఈ నేపథ్యంలో ఆయన ఎక్స్ ద్వారా స్పందించారు.

సంకెళ్ల తెంచి స్వేచ్ఛను పంచి జనం ఆకాంక్షలను నిజం చేస్తూ సాగిన ఈ నెల రోజుల ప్రస్తానం తృప్తినిచ్చిందని పేర్కొన్నారు. తాము సేవకులం తప్ప పాలకులం కాదన్న మాట నిలబెట్టుకుంటూ, పాలనను ప్రజలకు చేరువ చేస్తూ, అన్నగా నేనున్నానని హామీ ఇస్తూ జరిగిన ఈ నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతి ఇచ్చిందని అన్నారు.

పేదల గొంతు వింటూ, యువత భవితకు దారులు వేస్తూ, మహాలక్ష్ములు మన ఆడబిడ్డల ముఖాల్లో ఆనందాలు చూస్తూ, రైతులకు భరోసానిస్తూ సాగిన నెల రోజుల నడక ఉజ్వల భవిత వైపునకు సాగుతోందన్నారు. పెట్టుబడులకు కట్టుబడి ఉన్నామని, పారిశ్రామిక వృద్ధికి పెద్దపీట వేస్తూ, నగరాల అభివృద్ధికి నగిషీలు చెక్కుతూ, మత్తులేని చైతన్యపు తెలంగాణ



కోసం గట్టి పట్టుదలతో ఈ నెల రోజుల పాలన బాధ్యతగా సాగిందని వివరించారు. రేవంతన్నగా తనను గుండెల్లో పెట్టుకున్న తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఇకపైనా తన బాధ్యత నిర్వర్తిస్తానని సుదీర్ఘ పోస్టు చేశారు.

## 24 గంటల్లో 756 కరోనా కేసులు .. 889 మంది డిశ్చార్జ్



సీకే న్యూస్ హైదరాబాద్ : వరుసుగా మూడో రోజు దేశంలో 700కు పైగా కరోనా కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 756 కొత్త కరోనా కేసులు వెలుగులోకి వచ్చాయి. దీంతో ప్రస్తుతం దేశంలో 4వేల 49 యాక్టివ్ కేసులున్నాయి.

వివరాలు 2లో..

## మోదీపై కామెంట్స్.. ముగ్గురు మాల్దీవుల మంత్రులు సస్పెన్షన్



సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రధాని నరేంద్ర మోదీతో పాటుగా భారతీయులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముగ్గురు మంత్రులను మా ల్దీవుల ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ విషయాన్ని మాల్దీవుల అధికార ప్రతినిధి ఇబ్రహీం ఖలీల్ వెల్లడించారు. షియూనా, మాల్షా, హసన్ జిహాన్ అనే ముగ్గురు మంత్రులపై వేటు పడింది. సోషల్ మీడియాలో మోదీతో పాటుగా దేశాన్ని టార్గెట్ చేసుకుని ఇష్టారీతిన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారం రేగడంతో

వివరాలు 2లో..

## జగనన్న వదిలిన బాణం ఇప్పుడు జగనన్న పైనే తిరుగుతోంది

కాంగ్రెస్ లో చేరిన షర్మిల టీడీపీ హస్తం ఉందన్న సజ్జల

వాళ్లింట్లో వ్యవహారంతో మాకేంటి సంబంధం అంటూ చంద్రబాబు ఫైర్

సీకే న్యూస్ హైదరాబాద్ :షర్మిల కాంగ్రెస్ లో చేరడం వెనుక టీడీపీ పెద్దల హస్తం ఉందంటూ ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించడం తెలిసిందే. సజ్జల వ్యాఖ్యలకు టీడీపీ అధినేత చంద్రబాబు కౌంటర్ ఇచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో ఏర్పాటు చేసిన రా కదలిరా సభలో చంద్రబాబు మాట్లాడుతూ... చెల్లెల్ని ఆరోజున జగనన్న బాణం అన్నారని వెల్లడించారు. జగనన్న వదిలిన బాణం ఏమైంది ఈ రోజు... ఆ జగనన్న పైనే తిరుగుతూ ఉంది అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. “వాళ్లింట్లో వ్యవహారంతో మాకేంటి సంబంధం? ఆమెను నేనే ఆడిస్తున్నానంట. అంటే, ఆ రోజున ఆవిడతో

వివరాలు 2లో..





## నెల్లూరు జిల్లాలో లారీని ఢీకొట్టిన తెలంగాణ ఆర్టీసీ బస్సు.. ఇద్దరి మృతి

- మిర్యాలగూడ నుంచి తిరుపతి వెళ్తుండగా ప్రమాదం
- అక్కడికక్కడే మృతి చెందిన డ్రైవర్ వినోద్
- మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

వివరాలు 2లో..

## అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చుంటే బాగుండేది




సీకే న్యూస్ హైదరాబాద్ :గతేడాది నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చి ఉంటే బాగుండేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో అలాంటి తప్పులు చేయమని చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ కు ఓటేసిన వాళ్లు ఇప్పుడు పునరాలోచనలో పడ్డారని చెప్పారు. జహీరాబాద్ లోక్‌సభ సన్నాహక సమావేశంలో కేటీఆర్ ఈ కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..

## మంగళగిరి ఆలయాల్లో నారా లోకేశ్ కుటుంబం ప్రత్యేక పూజలు

- మంగళగిరిలో వివిధ ఆలయాలను సందర్శించిన లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్, భువనేశ్వరి
- లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రదక్షిణలు
- మెట్లపూజ చేసిన లోకేశ్
- రాజ్యలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

వివరాలు 2లో..



# జగనన్న వదిలిన బాణం ఇప్పుడు జగనన్న పైనే తిరుగుతోంది

- మొదటి పేజి తరువాయి

పాదయాత్ర చేయించింది కూడా నేనేనా? ఇప్పుడు కూడా నేనే ఆమెతో తిరుగుబాటు చేయించానంట. ఇలాంటి అబద్ధాలు చెప్పడానికి సిగ్గుండాలి" అంటూ ధ్వజమెత్తారు.

**ఆ రోజున వైఎస్ ను చంపింది రిలయన్సే అంటూ దాడులు చేశారు!**

చంద్రబాబు తన ప్రసంగంలో వైఎస్ మరణం అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఆ రోజున వైఎస్ చనిపోతే అందుకు రిలయన్సే కారణం అంటూ దాడులు చేశారని వెల్లడించారు. "ఆ తర్వాత ఏం జరిగిందో అందరికీ తెలుసు. రిలయన్స్ అధినేత రాష్ట్రానికి వస్తే, వాళ్ల మనిషి పరిమళ్ నత్వానీకి వైసీపీ రాజ్యసభ అవకాశం ఇచ్చారు. ఇదీ ఆయన విశ్వసనీయత. ఇంతటి విశ్వసనీయత ఉన్న వ్యక్తిని ఏమనాలో అర్థం కావడంలేదు? అంటూ చంద్రబాబు విమర్శనాస్త్రాలు సంధించారు.

**పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం అంట!**

జగన్ రెడ్డి ప్రతిసారీ పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటున్నాడని, అదేంటో తనకు అర్థం కావడంలేదని చంద్రబాబు ఎద్దేవా చేశారు. జగన్ దేశంలోనే అత్యంత ఆదాయం వచ్చే ముఖ్యమంత్రి అని, ఆయన సంపద విలువ రూ.510 కోట్లు అని పేర్కొన్నారు. దేశంలో అందరు ముఖ్యమంత్రుల ఆదాయం కంటే ఈయన ఆదాయమే ఎక్కువ అని తెలిపారు. ఈ ఐదేళ్లలో ప్రజల ఆదాయం పెరగలేదు కానీ, జగన్ ఆదాయం మాత్రం పెరిగిందని అన్నారు.

# ఆచంట సభలో 'సైకిల్ రాజా' పిట్టకథ చెప్పిన చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో ఏర్పాటు చేసిన రా కదలిరా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలు మర్యాదకు మారుపేరు అని ఎన్టీఆర్ చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ ఎటు చూసినా పచ్చని పంటపొలాలు ఆహ్లాదకరంగా కనిపిస్తాయని పేర్కొన్నారు. ఎక్కడో బ్రిటన్ నుంచి వచ్చిన కాటన్ ఇక్కడ బ్యారేజి నిర్మించాడని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు ఓ పిట్టకథ చెప్పారు.



**సైకిల్ రాజా... బైక్ ఎక్కితే ఏం జరిగిందో చూడండి!**

ఆచంట సభలో చంద్రబాబు ఓ పిట్టకథ చెప్పారు. రాజా అనే ఓ వ్యక్తి ఉండేవాడని, అతడు ఎప్పుడూ సైకిల్ పై ప్రయాణించేవాడని తెలిపారు.

"పెట్రోల్ ఖర్చు లేదు, ఏ కష్టం లేదు... ఎక్కడికెళ్లాలన్నా సైకిల్ ఎక్కి దూసుకెళ్లేవాడు. అతడి జీవితం సాఫీగా సాగిపోతోంది. కానీ, ఒక వ్యక్తి వచ్చాడు... నువ్వు నాతోరా... స్పీడుగా తీసుకెళతాను... స్వర్గం చూపిస్తాను అని చెప్పాడు. ఆ విధంగా రాజాను మోటార్ బైక్ ఎక్కించుకున్నాడు. కొంతదూరం పోయాక పెట్రోల్ అయిపోయింది... రాజాను పెట్రోల్ కొట్టించమన్నాడు. దాంతో చేసేదిలేక రాజా పెట్రోల్ కొట్టించాడు. మరికొంత దూరం వెళ్లాక బైక్ రిపేరు వచ్చింది. రాజాతోనే ఆ బైక్ రిపేరు చేయించాడు. ఇంకొంత ముందుకెళ్లాక చీకటిపడింది. బైక్ ఆపేసిన ఆ వ్యక్తి రాజా ఒంటిపై ఉన్న అన్నీ దోచుకుని వెళ్లిపోయాడు" అని చంద్రబాబు వివరించారు. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతోంది కూడా ఇదేనని అన్నారు. రాష్ట్రంలో అన్ని ధరలు పెరిగిపోయాయని, ప్రజలను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. కరెంటు చార్జీలు, పెట్రోలు ధరలు, నిత్యావసరాల ధరలు పెంచబోమని చెప్పి, మాట తప్పారని మండిపడ్డారు.

**కానీ ఒక్కసారి తప్పటడుగు వేశారు!**

2014లో ఈ జిల్లాలో మొత్తం 15 అసెంబ్లీ స్థానాల్లో టీడీపీని గెలిపించారని చంద్రబాబు వెల్లడించారు. మొత్తం 3 ఎంపీ స్థానాల్లో టీడీపీకే విజయం అందించారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన జైత్రయాత్రను ఇక్కడ్నించే ప్రారంభిస్తున్నాం అని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీనే కాదు జనసేన పార్టీని కూడా ఎక్కువగా అభిమానించే జిల్లా పశ్చిమ గోదావరి అని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ, మొట్టమొదటిసారిగా ఒక్కసారి తప్పటడుగు వేశారని, అది 2019లో అని వెల్లడించారు. "వైసీపీ సినిమా అయిపోయింది. తొందరలోనే వీళ్లు పోతారు. ఈ ఐదేళ్లలో ప్రజల జీవితాలు ఏమైనా మారాయా? ఈ ముఖ్యమంత్రి మాయమాటలు చెబుతున్నాడు" అంటూ విమర్శించారు.

# మే నెలాఖరు కల్లా సీతారామ కాలువ పనులు పూర్తి చేయాలి



మే నెలాఖరు కల్లా సీతారామ కాలువ పనులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరారావు నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సత్తుపల్లి, పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్ష సందర్భంగా సీతారామ పనుల పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి తుమ్మల పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సాగు నీరందించే ఉద్దేశంతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు మంత్రి తుమ్మల. అనుకున్న స్థాయిలో పనుల్లో వేగం పెంచితే.. ఈ ఏడాదిలోనే వైరా ప్రాజెక్టు, లంకా సాగర్, ఎన్నెస్పీ ఆయకట్టులోని సుమారు లక్షా 60 వేల ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఇప్పటికే ప్రాజెక్టుకు సుమారు రూ. 7500 కోట్లు ఖర్చు చేశారని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి మూడు పంప్ హౌజ్ లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ఏన్కూరు దగ్గర లింకు కెనాల్ పనులకు టెండర్లు పూర్తి చేసి పనులు మొదలుపెట్టి వేగంగా పూర్తి చేయాలని తుమ్మల సూచించారు. సుమారు రూ. 70 కోట్లతో ఈ పనులుపూర్తి చేస్తే వచ్చే సీజన్ లోనే వైరా ప్రాజెక్టు, లంకసాగర్, బేతుపల్లి పరిధిలో ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉందన్నారు. ఇటీవల గండుగులపల్లిలో జరిగిన సమావేశంలో సమీక్షించిన అంశాలను ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి మంత్రి తుమ్మల తీసుకెళ్లగా.. సంబంధిత పనులను దశల వారీగా ప్రాధాన్యతను బట్టి పూర్తిచేసి మే నెలాఖరు కల్లా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. యాతాలకుంట భూసేకరణ పూర్తయితే సత్తుపల్లి టన్నెల్ ద్వారా లంకసాగర్,

బేతుపల్లి కెనాల్ కు ఈ సీజన్ లోనే సాగునీరు అందించే అవకాశం ఉందని తుమ్మల తెలిపారు. సీతారామ కాలువల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే నెలాఖరు కల్లా అన్ని ప్రాంతాల్లో కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. ఏన్కూరు వద్ద కాలువ పనులు పూర్తి చేస్తే.. అక్కడి నుంచి వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ కలిపే పనులు చేపట్టవచ్చని.. ఈ పనులకు సంబంధించి వెంటనే టెండర్లు ఆహ్వానించాలని నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. ఈ పనులు పూర్తయితే.. సీతారామ ద్వారా నీరు ఎన్నెస్పీ ఆయకట్టుకు నీరు అందించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. లింకు కెనాల్ పనులు పూర్తి చేస్తే.. వైరా జర్వాయర్ తోపాటు లంకాసాగర్ కు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. సత్తుపల్లి ట్రంకు కెనాల్ కు సంబంధిచి భూ సేకరణకు చెల్లించాల్సిన రూ. 12 కోట్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ నిధులు చెల్లించి వెంటనే పనులు చేపడితే యాతాలకుంట ట్రంకు పనులు పూర్తి చేయవచ్చని సూచించారు. అదేవిధంగా పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలేరు టన్నెల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు సైతం నీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులకు సూచించారు. పై పనులన్నీ పూర్తి చేస్తే వైరా రిజర్వాయర్ కింద లక్షా 60 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మెలకువతో ఉండి బ్రెయిన్ సర్జరీ చేయించుకున్న 5 ఏళ్ల బాలిక



దేశరాజధాని న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో అరుదైన సర్జరీ జరిగింది. అక్షిత అనే ఐదేళ్ల బాలిక స్పృహలో ఉండి బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ చేయించుకుంది. చిన్నారిని మెలకువతో ఉంచి న్యూరో సర్జన్ల బృందం కణితిని విజయవంతంగా తొలగించింది. చేతనలో ఉండి ఈ సర్జరీని చేయించుకున్న ప్రపంచ అతి పిన్న వయస్కురాలిగా బాలిక నిలిచిందని ఎయిమ్స్ వైద్యులు వెల్లడించారు. ఈ సర్జరీ టెక్నిక్‌ని 'అవేక్ క్రానియోటమీ'గా పిలుస్తారని, ఎడమ పెరిసిల్వియన్ ఇంట్రాయాక్సియల్ బ్రెయిన్ ట్యూమర్ తొలగింపులో దీనిని ఉపయోగించినట్టు వైద్యులు వెల్లడించారు. జనవరి 4న ఈ సర్జరీ జరిగిందని ఎయిమ్స్ ఒక ప్రకటనలో తెలిపింది. బాలిక మెదడు ఎడమ వైపు భాగంలో స్పీచ్ లేదా లాంగ్వేజ్ ప్రాంతానికి ఆనుకుని కణితి ఉన్నట్టుగా చిన్నారి మూర్ఛల హిస్టరీ, మెదడు ఎంఆర్ఐ స్కాన్‌ల ద్వారా వైద్యులు గుర్తించారు. బాలికకు లోకల్ అనస్థీషియా ఇవ్వడానికి తీసుకున్న సమయంతో కలిపి మొత్తం 3 గంటలపాటు సర్జరీ కొనసాగిందని డాక్టర్లు తెలిపారు. ప్రక్రియ అంతా బాలిక స్పృహలోనే ఉండడంతో న్యూరో సర్జన్ల బృందం కణితిని విజయవంతంగా తొలగించిందని, మేల్కొని ఉన్నప్పుడు కణితిని తొలగించడం ద్వారా నరాల సంబంధిత లోపాలను చాలా వరకు తగ్గించవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు. అయితే కొంత నొప్పిని అనుభవించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఆపరేషన్ ప్రక్రియ మధ్యలో మూర్ఛ రాకుండా బాలిక మెదడు ఉపరితలంపై ఐస్ కోల్డ్ సెలైన్‌ను ఉపయోగించామని డాక్టర్లు తెలిపారు. సర్జరీ సమయంలో చిన్నారికి వివిధ వస్తువులు, జంతువుల బొమ్మలను చూపించారు. కాగా సర్జరీ అనంతరం చిన్నారి అక్షిత ఆరోగ్యంగానే ఉందని, సోమవారం ఇంటికి పంపించనున్నట్టు ఎయిమ్స్ వైద్యులు తెలిపారు. డాక్టర్ మిహిర్ పాండియా, డాక్టర్ జ్ఞానేంద్ర పాల్ సింగ్ నేతృత్వంలోని బృందం ఈ సర్జరీ నిర్వహించింది.

# 24 గంటల్లో 756 కరోనా కేసులు .. 889 మంది డిశ్చార్జ్

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ బులిటెన్ రిలీజ్ చేసింది. మరోవైపు గడిచిన 24 గంటల్లో కరోనాతో మరో ఐదుగురు చనిపోయారు. కేరళ, మహారాష్ట్రలలో రెండు మరణాలు నమోదు కాగా జమ్మూ కశ్మీర్‌లో ఒక కేసు నమోదైంది. దీంతో మరణాల సంఖ్య 5,33,392 కు చేరుకుంది. ఇక కోవిడ్ -19 నుండి 889 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టివ్ కేసులలో, వీటిలో ఎక్కువ భాగం (సుమారు 92 శాతం) హోమ్ ఐసోలేషన్‌లో కోలుకుంటున్నారు. రికవరీ రేటు 98.81 శాతంగా ఉండగా, మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. దేశంలో ఇప్పటివరకు 220.67 కోట్ల డోస్‌ల కోవిడ్ -19 వ్యాక్సిన్‌లు ఇవ్వబడ్డాయి.కరోనా కేసులు మళ్లీ పెరుగుతూనే ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మాస్క్ లు ధరించాలని, శుభ్రత పాటించాలని చెబుతున్నారు. ఏ మాత్రం కరోనా లక్షణాలు కనిపించిన వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నారు.

# మోదీపై కామెంట్స్.. ముగ్గురు మాల్దీవుల మంత్రులు సస్పెన్షన్

- మొదటి పేజి తరువాయి

మాల్దీవుల ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రధాని మోదీ ఇటీవల లక్షద్వీప్ పర్యటించారు. ఆ పర్యటనకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. సాహసాలు చేయాలనుకునే వారు తమ లిస్ట్‌లో లక్షద్వీప్‌ను కూడా చేర్చుకోవాలని మోదీ కోరారు. అయితే దీనిని తప్పుపడుతూ మాల్దీవులు జీర్ణించుకోలేకపోతోంది. భారత్‌పై, ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం మొదలుపెట్టారు. మాల్దీవుల మంత్రి మరియం షియునా మోదీపై అవమానకర వ్యాఖ్యలు చేసింది. ట్విట్టర్ వేదికగా మోదీని క్లౌన్ జోకర్, తోలుబొమ్మగా పేర్కొంది.

# నెల్లూరు జిల్లాలో లారీని ఢీకొట్టిన తెలంగాణ ఆర్టీసీ బస్సు.. ఇద్దరి మృతి

:నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం మోచర్ల వద్ద తెలంగాణ ఆర్టీసీ బస్సు లారీని ఢీకొట్టిన ఘటనలో డ్రైవర్ సహా మరొకరు మృతి చెందారు. టీఎస్ ఆర్టీసీ బస్సు మిర్యాలగూడ నుంచి తిరుపతికి వెళ్తుండగా మోచర్ల వద్ద లారీని బస్సు వెనకనుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు ముందుభాగం నుజ్జునుజ్జు అయింది. దీంతో డ్రైవర్ వినోద్ (45) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో ఏడుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నెల్లూరు తరలించారు. వీరిలో 65 ఏళ్ల వృద్ధురాలు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మంగళగిరి ఆలయాల్లో నారా లోకేశ్ కుటుంబం ప్రత్యేక పూజలు

:టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరిలోని ప్రముఖ ఆలయాలను కుటుంబసమేతంగా సందర్శించారు. ఈ ఉదయం తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి, తనయుడు దేవాన్ష్‌తో కలిసి నారా లోకేశ్ మంగళగిరిలోని ప్రముఖ దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ముందుగా మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రదక్షిణలు చేశారు. పండితుల వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి కిరీటం అలంకరించి, చెంచులక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శివాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలుచేశారు. అనంతరం పానకాల లక్ష్మీనరసింహస్వామి మెట్లపూజ చేశారు. మెట్ల మార్గంలో వెళ్లి పానకాల స్వామిని దర్శించుకున్నారు. కొండపైన ఉన్న రాజ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. రాజ్యలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో పూజలు చేసి, పట్టువస్త్రాలు సమర్పించి, వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చుంటే బాగుండేది

- మొదటి పేజి తరువాయి

పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉంటుందని చెప్పిన కేటీఆర్.. ఎక్కువ స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పులను చూపించి కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు. జిల్లాల సంఖ్య తగ్గించేందుకు సీఎం రేవంత్ కమిషన్ వేస్తామంటున్నారు. కొత్త జిల్లాలు రద్దు చేస్తే ప్రజలు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు.

# తెలంగాణలో 33 జిల్లాల పునరేకీకరణ దిశగా సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన...?

- మొదటి పేజి తరువాయి

ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రానికి 33 జిల్లాలు అవసరం లేదన్న భావనతో ఉన్నారు. 33 జిల్లాల్లో బాగా చిన్న జిల్లాలను కలిపేసి, జిల్లాల సంఖ్యను తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఈ జిల్లాల పునర్ వ్యవస్థీకరణ కోసం ఓ కమిషన్ ఏర్పాటు చేసేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమవుతున్నారు. రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లు పెట్టే అవకాశముంది.

## సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోండి

## చందాయిపేట గ్రామసర్పంచ్ బుడ్డస్వర్ణలతభాగ్యరాజ్



సి కే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి. శ్రీనివాస్.జనవరి.07 : చేగుంట మండల్ చందాయి పేట గ్రామ సర్పంచ్ స్వర్ణ భాగ్య రాజు మాట్లాడుతూ జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా ప్రభుత్వం ఆస్పత్రి నందు మూడు నెలలకు ఒకసారి జరిగే వికలాంగులను గుర్తించి అర్హత గల వారికి సదరం ధృవీకరణ పత్రం పొందుటకు గాను జనవరి 2024 సంబంధించిన క్యాంపు తేదీలు మీసేవ ఈసేవ కేంద్రాలకు కేటాయించడం జరిగిందని చందాయిపేట సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ తెలిపారు సదరం క్యాంపుకు హాజరు కావాలనుకున్నవారు దివ్యాంగులు తమ దగ్గరలో ఉన్న మీసేవ/ఈ సేవ కేంద్రం నందు ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకొని రసీదు లో కేటాయించబడిన రోజున ఉదయం 9 గంటలకు నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు ఆన్లైన్లో నమోదు కాని వారు సదరన్ క్యాంపుకు హాజరు కావలసిన అవసరం లేదు అని సర్పంచ్ గారు పేర్కొన్నారు సదరం క్యాంపు తేదీలు ఈ క్రింది విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 09-01-2004 మంగళవారం నాడు వినికిరికి లోపం దృష్టిలోపం మానసిక మా%శీ%ద్యమం. 10-01- 2024 బుధవారం నాడు శారీరిక వికలాంగులు ఆర్థోపెడికల్ వికలాంగులు18-01-2024 గురువారం నాడు మూగ. వినికిడి లోపం. దృష్టిలోపం. మానసిక మా మా%శీ%ధ్యమం 19-01-2024 శుక్రవారం నాడు ఆర్థోపెడికల్ వికలాంగులు 23-01-2024 మంగళవారం నాడు దృష్టి లోపం. వినికిడి లోపం. మానసిక మా%శీ%ద్యము 24-01-2024 వారం నాడు ఆర్థోపెడికల్ వికలాంగులు ఊరికి తేదీలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సదరన్ క్యాంపుకు వచ్చేవారు మీరు తీసుకోవాల్సిన మీసేవ రసీదు, ఫోటో, ఆధార్ జిరాక్స్, మరియు ఆదేశాల మేరకు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోగలరని సర్పంచ్ బుడ్డస్వర్ణలతభాగ్యరాజ్ తెలియజేశారు.

## అర్థిక సహాయం అందజేత



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 7. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన వట్టిపల్లి నరసింహ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు (%రూజీ=% ఫౌండేషన్) ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో (5000వేల రూపాయలు ) అందజేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజల సౌకర్యార్థం ర్యాంపుల నిర్మాణం-విప్ బీర్ల ఐలయ్య





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 7 :యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీనగర్ నుండి యదగిరిపల్లి వరకు ఉన్న హైవే రోడ్డు నుండి ప్రజలప్రయాణానికి అనువుగా ఉండటం కోసం ర్యాంపుల నిర్మాణానికి ప్రభుత్వ విప్ అలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ మూడు ర్యాంపుల వల్ల యదగిరిపల్లి, వంగపల్లి,గాంధీ నగర్,మల్లాపూర్,బిసి కాలనీ కి వెళ్లే ప్రజలకు సౌకర్యంగా ఉండటం కోసం ఈ ర్యాంపుల నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. అనంత రం యాదాద్రి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన నూతన నిర్మాణ వ్యాపార సముదాయాలను సందర్శించారు. అనాలోచితంగా ఈ రోడ్డు నిర్మించడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, ర్యాంపుల నిర్మాణం చేపట్టడంతో ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని,ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కూడా ఈ ర్యాంపుల వల్ల రోడ్డు దిగి వెళ్ళటానికి సౌకర్యంగా ఉంటుందని బీర్ల ఐలయ్య గారు అన్నారు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ సుధా హేమెంధర్ గౌడ్,వైస్ చైర్మన్ కాటం రాజు,కౌన్సిలర్లు సీస విజయలక్ష్మి కృష్ణ,ముఖ్యర్ల మల్లేష్,బిట్టు హరీష్,భరత్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్,అధికారులు ఆర్ అండ్ బీ %జుజు% శంకరయ్య,%జీజు%లు భరత్,కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరు విద్యార్థికి గోల్డ్ మెడల్

పలమనేరు, జనవరి7 సి కే న్యూస్

పలమనేర్ దండపల్లి విద్యార్థికి గోల్డ్ మెడల్

వివరాలు ఇలా ఉన్నాయి

పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం దండపల్లి గ్రామానికి విద్యార్థిని సి పుష్పలత కు ప్రొఫెసర్ పిఎన్ దామోదరం ఎండోమెంట్ మెమోరియల్ అవార్డు జె ఎన్ టి యు అనంతపురం ఎంటెక్లో స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ లో టాపర్గా వచ్చిన సి పుష్పలతకు గోల్డ్ మెడల్ ప్రధానం చేయడం జరిగింది. వ్యవసాయదారిత కుటుంబమైన సి పుష్పలత చిన్నప్పటి నుంచి చదువులో ఉన్నతంగా రాణిస్తూ ఉండేది ఆమె ప్రతిభను గుర్తించి ఉన్నత చదువులకై తాము కష్టించి కూలి పనులు చేసి అమ్మాయిని చదివించామని చెప్పారు పుష్పలతను ఈరోజు గోల్డ్ మెడల్ తో స్టేజ్పై చూడడం మాకు పట్టలేని సంతోషంగా ఉందని ఈ సందర్భంగా పుష్పలత తల్లిదండ్రులు సి కొండయ్య లక్ష్మీదేవి తెలియజేశారు. తమ గ్రామ అమ్మాయికి ఈ విధంగా అవార్డు రావడం మాకందరికీ సంతోషంగా ఉందని ఈ సందర్భంగా గ్రామస్తులు కూడా తెలియజేశారు




## అయోధ్య శ్రీ సీతారాముల వారి అక్షింతలు గడప గడపకు పంపిణీ.....





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 07:అయోధ్య శ్రీ సీతారాముల వారి అక్షింతలు గడప గడపకు పంపిణీ చేసే కార్యక్రమం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఆదివారం రోజున అంగరంగ వైభవంగా జరిగింది ప్రజలు అందరూ భక్తి శ్రద్ధలతో జై శ్రీరామ్ అంటూ అక్ష%శీ%తలను హారతిపట్టి సాగరంగ ఆహ్వానించి వారి వారి ఇండ్లల్లోకి తీసుకోవడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రామ మందిరం నిర్మాణం పూర్తి చేసి హిందూ మతం గొప్పతనాన్ని యావత్ ప్రపంచానికి తెలిసేలా ఈనెల 22 న జరిగే ప్రారంభ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్క హిందువు భక్తిశ్రద్ధలతో వీక్షిస్తూ వారికి దగ్గర్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తూ రామ నామాన్ని స్మరిస్తూ ఉండాలి అని తద్వారా హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువత బండారి ప్రసాద్,పేరపు సిద్దులు,కొరుటూరి ప్రశాంత్,పల్లె రంజిత్,అమలేశ్వర్,దంతూరి శ్రీను,పరశురామ్,లోడే రాజు,సాయి,ప్రవీణ్,ఉమేష్,రాజు,శ్రీకాంత్,శ్రీను,కమలాకర్, మహేష్,సంపత్,సిద్దులు,నగేష్అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## 114. కేజీ ల ఎండు గంజాయి స్వాధీనం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్( ఎన్ఫోర్స్మెంట్) గణేష్ ఆదేశాలతో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ( ఎన్ఫోర్స్మెంట్) తిరుపతి సూచనలతో ఎన్ఫోర్స్మెంట్ సీఐ సర్వేశ్వర్ తన సిబ్బంది తో భద్రాచలం లోని ఎక్సైజ్ చెకపోస్ట్ గోదావరి బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేయగా ఐచర్ వ్యాన్ లో ఖాళీ ట్రే మధ్యలో 114. కేజీ ల ఎండు గంజాయి ని చింతూరు( ఆంధ్ర ప్రదేశ్) నుండి ఔరాంగబాద్ (మహా రాష్ట్ర ) కు రవాణా చేస్తూన్న విజయ్ సందు గైక్వాడ్ ను అదుపులోకి తీసుకొన్నారు. అధికారులు అతనిని విచారించగ నాసిక్ కి చెందిన మహావీర్ అశోక్ మలు కి చెందిన గంజాయి ని ఔరంగబాద్ కి రవాణా చేస్తున్నాను అని తెలిపినాడు. అధికారులు వీరిద్దరిపై కేసు నమోదు చేసి గంజాయి ని ,ఐచర్ వ్యాన్, 12000 నగదు ను, మొబైల్



ను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టు కున్న గంజాయి విలువ 35 లక్షలు ఉంటుందని అసిస్టెంట్ కమీషనర్ గణేష్ తెలిపారు

ఇట్టి దాడులలో ఎస్సై ముబుషర్ అహమ్మద్

హెడ్ కానిస్టేబుల్స్: కరీం, బాలు కానిస్టేబుల్స్: సుదీర్ ,హరీష్ ,వెంకటేష్, హన్మాంతరావు, విజయ్ లు పాల్గొన్నారు.

## కల్పవృక్ష నారసింహ సాలగ్రామాన్ని దర్శించిన సినీతార మాధవీలత.....

ఏకాదశిని పురస్కరించుకొని కల్పవృక్ష నారసింహ సన్నిధిలో లక్ష తులసి అర్చన....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాక వివిధ ప్రాంతాల నుండి భక్తుల రాకతో సందడిగా మారిన భద్రాద్రి దివ్య క్షేత్రంలోని గో గోవింద కల్ప వృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమం. ఇక్కడ కొలువై ఉన్న సాలగ్రామమూర్తి కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నారసింహ స్వామి. ఇక్కడ ఏది కోరితే అది జరుగుతుందని భక్తుల విశ్వాసం. కోర్కెలు తీర్చే కల్ప వృక్షనారసింహ సాలగ్రామ మూర్తి వైభవాన్ని తెలుసుకున్న ఎంతోమంది విఐపి లతో పాటుగా సాధారణ భక్తులు సైతం ప్రతినిత్యం భద్రాద్రి దివ్య క్షేత్రానికి రావడం కల్ప వృక్ష నారసింహునికి ముడుపులు కట్టుకొని సాలగ్రామ తీర్థాన్ని స్వీకరించడం జరుగుతుంది. అందులో భాగంగానే ఆదివారం సినీ నటి మాధవీలత కల్ప వృక్ష నారసింహ సాలగ్రామాన్ని దర్శించి విశేష పూజల్లో పాల్గొని సాలగ్రామానికి ముడుపులు కట్టుకోవడం జరిగినది ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ కల్ప వృక్ష నరసింహమూర్తి చాలా మహిమలు గలదని గతంలో నేను అయోధ్యలో రామ మందిరం దిగ్విజయంగా పూర్తి కావాలని ఇక్కడ ముడుపులు కట్టుకున్నానని కోరిక నెరవేరినందుకు స్వామిని మరోసారి దర్శించుకోవడానికి ఈ భద్రాద్రి దివ్య క్షేత్రానికి రావడం జరిగినదని అన్నారు. అలానే ఇక్కడ క్షేత్రంలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఎంతో మహిమాన్వితమైన శక్తి కలవాడని అవకాశం ఉంటే కల్పవృక్ష నారసింహ దర్శనం కొరకు మళ్ళీ మళ్ళీ ఈ భద్రాద్రి దివ్య క్షేత్రానికి వస్తానని అన్నారు. సాలగ్రామ దర్శనానికి వచ్చిన మాధవీలత బృందానికి ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేయడం జరిగినది , ఈ కార్యక్రమంలో కల్పవృక్ష నరసింహ ఆశ్రమ నిర్వాహకులు డా.కృష్ణ చైతన్య స్వామి,సంస్థ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్ర మోడీ వాలీబాల్ టోర్నమెంట్.

- ఆసుపాక ఆటగాళ్లకు ప్రథమ బహుమతి.



సికె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.గత రెండు రోజుల నుంచి సత్తుపల్లి భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నరేంద్ర మోడీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.

ఈ పోటీలో మొదటి బహుమతి గెలుపొందిన వాలి బాల్ టీమ్ ఆసుపాక ఆటగాళ్లకు కి ప్రథమ బహుమతి కింద 15 వేల రూపాయలు , ట్రోపిని అందజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి రమేష్ , ద్వితీయ టీమ్ బాసరం,తృతీయ టీమ్ గుండేపట్వరి గూడెం కు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ క్రీడలను ఉద్దేశించి ఈ వి రమేష్ మాట్లాడుతూ 75 వేల స్వతంత్ర భారత దేశంలో నరేంద్ర మోడీ ఈ పదేళ్ల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అనేక రకమైనటువంటి సంస్కరణ చేయటమే కాకుండా దేశ యువతను సాంప్రదాయ క్రీడలైన వాలీబాల్,కో, కబడ్డీ లాంటి ఆటను ప్రోత్సహిస్తూ దేశవ్యాప్తంగా ఖేల్ ఇండియా అనే ప్రోగ్రామ్ని ప్రవేశ పెట్టడం జరిగింది, యువత చెడు వ్యసనాలకు అలవాటు అవకుండా సెల్ ఫోన్ లో ఆటలు ఆడకుండా శరీరానికి మరియు మానసికంగా ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని అందించడం కోసం ఇలాంటి ఆటలు ఆడి దేశ భవిష్యత్ కి వెన్నుముకల నిలవాలని రాబోయే రోజులలో ఒలంపిక్స్ క్రీడల్లో మరియు జాతీయ క్రీడల్లో మరియు ఆశ క్రీడల్లో దేశ కీర్తి ప్రతిష్టలను నిలబెట్టే విధంగా యువత సిద్ధం అవ్వాలి అని నరేంద్ర మోడీ ఆటలను ప్రోత్సహిస్తూ దేశవ్యాప్తంగా ఖేల్ ఇండియా కింద ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది కావున యువత సన్మార్గంలో నడుస్తూ ఆరోగ్యకరమైన క్రీడలు ఆడి వారి భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, మున్నా మిశ్రా, జొన్నలగడ్డ నరేష్,సురేష్,రఘు,రిషి,కిషోర్,మధు,సతీష్,రవి,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## మసీదును ప్రారంభించిన పినపాక ఎంఎల్ఏ పాయం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,మణుగూరు మండలంలోని రామానుజారం గ్రామంలో మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మసీదును ప్రారంభించి ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ముస్లింలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ముస్లిం సోదరులకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో ముస్లిం సోదరుల కు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్ధి కోసం మరో పోరాటం.

● పూనెం ప్రదీప్ కుమార్

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,**భద్రాచలం నియోజకవర్గం లోని పలు సమస్యలపై భద్రాచలం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో పూనెం ప్రదీప్ కుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు . ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి నియోజకవర్గ ప్రముఖులు, రాజకీయ నాయకులు, మేధావులు, ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ మన భద్రాచలం ప్రాంత ప్రజల, నియోజక వర్గ అభివృద్ధి కోసం అనేక రకాల పోరాటాలను నిర్వహించేందుకు సిద్ధమవ్వడం జరుగుతుందని,

ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం భద్రాచలం నియోజక వర్గంలోని వెంకటాపురం, వాజేడు మండలాలను భద్రాచలం రెవిన్యూ డివిజన్ లో విలీనం చేయాలని, అతిపెద్ద మండలాలుగా ఉన్న దుమ్ముగూడెం, చర్ల మండలాలను విడదీసి మూడవ మండలంగా శ్రీసీతారామ మండలంగా ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం నియోజక వర్గం 6 మండలాలతో ఉండే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . భద్రాచలం నియోజకవర్గం లోని 6 మండలాలు, పినపాక నియోజకవర్గం లోని 7 మండలాలను కలిపి భద్రాద్రి శ్రీరామ జిల్లాగా నూతన జిల్లా భద్రాచలం కేంద్రంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా మంత్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పోలవరం ముంపు పేరుతో ఆంధ్రాలో కలిపిన విలీన గ్రామ పంచాయతీలైన ఎటపాక, కన్నాయి గూడెం, పిచుకలపాడు, పురుషోత్త పట్నం, గుండాల పంచాయితీలను భద్రాచలం మండలం లో కలపాలని, భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అనే



పేరుతో అనేక ఉద్యమాలు చేసిన తెలంగాణ ప్రాంత వాసులు భద్రాద్రి రాముడు భూములు ఆంధ్రాలో ఉండడం అనేక సమస్యలకు తావిస్తుందని తక్షణమే ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలిపే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పాండు రంగాపురం నుండి భద్రాచలం వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని, భద్రాచలం యొక్క ప్రాశస్త్యాన్ని ఏమాత్రం తగ్గించకుండా అయోధ్య, యాదాద్రి తరహాలో భద్రాద్రిని తీర్చిదిద్దాలని ఆ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు అడుసుమిల్లి జగదీష్, సిపిఎం నాయకులు నర్సారెడ్డి, టిడిపి నాయకులు ఎస్కే అజీమ్, ఎంఎల్ నాయకురాలు కెచ్చల కల్పనక్క, ప్రముఖ న్యాయవాది తిరుమలరావు, అలవాల రాజా, భూపతి రావు లు మాట్లాడుతూ భద్రాచలం ప్రాంతం నష్టపోయిన పరిస్థితిని వివరించారు. భద్రాచలం పట్టణానికి, నియోజకవర్గ అభివృద్ధి కోసం విధమైనటువంటి చర్యలు తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుందో ఆ విధమైనటువంటి కార్యాచరణ రూపొందించడం కోసం మరో మారు సమావేశాన్ని నిర్వహించాలని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు తగు చొరవ చూపి భద్రాచలం నియోజకవర్గం, భద్రాచలం పట్టణ, రామాలయం అభివృద్ధి కోసం చర్యలు చేపట్టవలసిందిగా వారు కోరారు.

ఈ కార్యక్రమంలో సి పి యం నాయకులు గడ్డం స్వామి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం, టిడిపి నాయకులు, ప్రముఖ న్యాయవాది కొడాలి శ్రీనివాసన్, పట్టణ ప్రముఖులు బోల్ల వెంకటేశ్వర్లు, బిజెపి ప్రముఖులు ఆవుల సుబ్బారావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పి డి ఎస్ యు నాయకులు శివ, ప్రముఖ వ్యాపారవేత్త పల్లంటి దేశప్ప, న్యాయవాది, భద్రాద్రి టైమ్స్ పత్రిక అధినేత కృష్ణ ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ డైరీ క్యాలెండర్ల ఆవిష్కరణ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 07,**రాష్ట్ర శాఖ రూపొందించిన 2024 నూతన సంవత్సరం డైరీ, వాల్ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ మరియు గత సంవత్సరంలో విడుదలైన ప్రభుత్వ ఉత్తర్వుల పుస్తకాలను స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయం భద్రాచలం వద్ద ఆవిష్కరించినట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు తెలిపారు.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి పి టి ఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి పాల్గొని మాట్లాడుతూ... ఉపాధ్యాయులు తమ బోధన ప్రణాళికలు రూపొందించు కోవడానికి క్యాలెండర్లు ఉపయోగపడతాయని, తాము ఎదుర్కొంటున్న సర్వీసు సమస్యలకు డైరీ మరియు ప్రభుత్వ ఉత్తర్వుల పుస్తకాలు ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు.

ప్రస్తుత అకాడమిక్ విధానం లోపభూయిష్టంగా ఉందని, ఉపాధ్యాయుడు విద్యార్థుల మానసిక స్థాయిని అంచనా వేసి బోధించే స్వతంత్రతను కోల్పోయాడని, బోధనా అనుభవంతో సంబంధం లేని వారు రూపొందించిన బోధనా విధానాలు, అకాడమిక్ విధానాల ప్రభావం విద్యార్థుల మానసిక వికాసం పై పడటం జరుగుతుందని, తిరోగమన ఫలితాలను చూస్తున్నామని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బోధనా అనుభవం కలిగిన మేధావులతో విద్యా ప్రణాళికలను రూపొందించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించవలసిన ప్రభుత్వ అధికారులు సకాలంలో స్పందించక పోవడమే గాక సాచివేత, అణచివేతకు పాల్పడుతున్నారని, ఇలాంటి పరిణామాలు కూడా బోధనపై పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.సత్తిబాబు, బి.ముత్తయ్య, బి.ప్రకాశరావు, కె.మల్లయ్య యు.సూర్యారావు లు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముడి అక్షంతల వితరణ

● అక్షంతల వితరణలో పాల్గొన్న జడ్పీటీసీ నరేందర్ గుప్తా ఆలయ చైర్మన్ కరుణాకర్ రెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్(ఎం) జనవరి 7 అయోధ్యలో ఈ నెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సిద్దాపురం గ్రామంలో సీతారామాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయోధ్యలో రాముల వారి దగ్గర పూజించినటువంటి అక్షంతలను గ్రామంలో ప్రతి ఒక్క ఇంటి ఇంటికి వెళ్లి అక్షంతలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగు కరుణాకర్ రెడ్డి జగన్ మోహన్ రెడ్డి బిక్షపతి పాపయ్య ఉప సర్పంచ్ స్వరూప మల్లారెడ్డి దశరథ రెడ్డి రవి మల్లేష్ సంజీవ రెడ్డి గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

### 42.1 కి. మీ పుల్ మార్తన్ రన్ పూర్తిచేసిన ఇంటిలిజెన్స్ ఇన్స్పెక్టర్ దుబ్బ కిషన్.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 7.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.

తేది 07.01 2024 రోజున రాచకొండ ఇన్స్టిట్యూట్ టీం మేడిపల్లి హైదరాబాద్ కోచ్ ప్రభాకర్ వారి ఆధ్వర్యంలో మార్తాన్ రన్ 2%ూ%24 నిర్వహించారు, ఈ రన్ 42.1 కిలోమీటర్లు ఘట్కేసర్ %ూ==% సర్వీస్ రోడ్ నుండీ హాయత్ నగర్ వరకు ఉదయం 6గంటలకు జరిగింది, ఈ మార్తాన్ రన్ లో హైదరాబాద్ ఇంటలిజెన్స్ %×ఎఎ శీటటఱఎవ% లో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ శ్రీ దుబ్బ కిషన్ పాల్గొని 42.2 కిలోమీటర్ల పరుగును 4 గం: 22 నిమిషాలలో పూర్తి చేయడం జరిగింది, ఇతను స్వగ్రామం యాదాద్రి జిల్లా వలిగొండ మండలం పొద్దుటూరు గ్రామం, ఇతనికి పరుగు అంటే ప్రాణం ఒక వైపు విధులు నిర్వహిస్తూనే ఈ పరుగు పందెలలో పాల్గొంటాడు, ఇతని తో పాటు, మిత్రులు మల్లేపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం 42.2కి. మీ, నాగారం గ్రామానికి చెందిన కట్టా శేఖర్ 21.2కి. మీ ఆఫ్ మార్తాన్ పరుగును పూర్తి చేయడం జరిగింది., వీరికి అధికారులు స్నేహితులు శ్రేయోభిలాషులు, అభినందనలు తెలియజేశారు.

## బోనగిరి ఎమ్మెల్యే ని కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 7.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని. పలిగొండ మండల నాయకులు ఈరోజు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా వలిగొండ మండల కాంగ్రెస్ నాయకుల క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ బాతరాజు బాలనర్సింహ, గరిసే రవి, మైసోళ్ళ లక్ష్మీనరసింహ,వెలిమినేటి సత్యనారయణ, మైసోళ్ళ యాదగిరి,వెంకటేష్,నర్సింహ, మైసోళ్ళ ప్రశాంత్, ప్రవీణ్, బొడ్డుపల్లి నరేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు మా ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుంది.

● ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి.



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**స్థానిక జే వి ఆర్ డిగ్రీ కాలేజ్ మైదానంలో ఆదివారం టి ఎన్ బి సీజన్ కప్ 3 టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన టి ఎన్ బి టీమ్ కు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి బహుమతిని అందజేసినరు.

అనంతరం రన్నర్ గా నిలిచిన రెడ్ స్లాసర్స్ టీమ్ కు , మ్యాన్ ఆఫ్ ది సీరీస్,బెస్ట్ బ్యాట్స్ మాన్,బెస్ట్ బౌలర్ లకు బహుమతులు అందచేశారు.

ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి

**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**
మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామం మాట్టెల వరలక్ష్మీ మేన కొడళ్ళు ఓణీల వేడుకలో చి"నవ్యశ్రీ మరియు చి"సాయి తేజస్విని లను సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీర్వదించినారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కంపెనీ లెవెల్ క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ బాబు),జనవరి 07,**
రుద్రంపూర్ ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు జరుతున్న మ్యాచ్ లో నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్. బలరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

చైర్మన్ 11 మరియు డైరెక్టర్స్ 11 మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్లో డైరెక్టర్స్ 11 టీం మొదట బ్యాటింగ్ చేసి 10 ఓవర్లకు 57 పరుగులు చేశారు ఆ లక్ష్యాన్ని చైర్మన్ 11 టీం చేదించి గెలుపొంధారు. ఈ మ్యాచ్లో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్.వి.కే. శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి. వేంకటేశ్వర రెడ్డి ఇతర జిఎం లతో కలిసి ఆధారు .

అలాగే మూడో ప్లేస్ కొరకు రామగుండం రీజన్ మరియు కార్పొరేట్ మరియు మణుగూరు ఏరియా టీంల మధ్య జరిగిన మ్యాచ్లో కార్పొరేట్ %ఙ% మణుగూరు ఏరియా టీం గెలుపొంది మూడో పేస్ లో నిలిచారు .అలాగే ఫైనల్ మ్యాచ్లో భాగంగా బెల్లంపల్లి రీజియన్ మరియు కొత్తగూడెం మరియు మణుగూరు ఏరియా టీమ్ ల మధ్య జరిగిన మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన కొత్తగూడెం మరియు మణుగూరు ఏరియా టీమ్ 20 ఓవర్ లకు 163 టార్గెట్ ను 8వికెట్స్ కోల్పోయి నిర్దేశించారు. ప్రస్తుతం బెల్లంపల్లి రీజన్ టీం వారు 8.4 ఓవర్స్ కు వికెట్ నష్టపోకుండా 63 పరుగులతో బ్యాటింగ్ చేస్తుంది అనంతరం గెలుపొందిన వారికి చైర్మన్ మరియు డైరెక్టర్స్ చేతుల మీదుగా బహుమతులను బహుకరించారు.

## రంభపురి జగద్గురువుల 68వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 07:**శ్రీమద్ రంభాపురి జగద్గురువుల 68వ జన్మదినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు.జన్మదిన వేడుకలు ఆలేరు మండలం, కొలనుపాక గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఈశ్వర్ ఖండ్రే గారు కర్ణాటక ప్రభుత్వ అటవీశాఖ మంత్రి,భువనగిరి ఏమ్మెల్యే శ్రీ కుంభం అనిల్





కుమార్ రెడ్డి గారు,ఎంపీపీ అశోక్ గారు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్లఐలయ్య మాట్లాడుతూ కొలనుపాక ప్రాంతాన్ని,ఈ ఆలయాలను కూడా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఇక్కడ ఆలయాలు అభివృద్ధి జరిగితే స్థానిక ప్రజలకు ఉపాధి కలుగుతుందని ఆ దేవుడి ఆశీర్వాదం ఉంటుందని బీర్ల ఐలయ్య గారు తెలిపారు.

# పార్టీ నిర్మాణం చాలా గొప్పది -సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 7.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో 2024 పార్టీ సభ్యత్వం పునరుద్ధరణ సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ఈ సమావేశంలో గోద శ్రీరాములు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ పార్టీ నిర్మాణం చేయడంలో సభ్యులు క్రియాశీల పాత్ర వహించాలని ప్రజాసంఘాల ప్రతిష్ట కోసం వాటి సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్య నుండి ప్రజా పోరాటాలు నిర్వహించాలని పార్టీ నిర్మాణం లో కొనసాగటం పార్టీ నిర్మాణమే చాలా గొప్పదని దానిని అనుసరించి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ సమావేశానికి మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం మండలానికి సంబంధించినది అందజేశారు పార్టీ నిర్ణయించిన సభ్యత్వం మరో 20 శాతం పెంచాలని సూచించిందని ఇందులో యువజన,విద్యార్థి మహిళా రంగాలను పార్టీలోకి కొత్త క్యాడర్ను ఆహ్వానించాలని కొత్త సభ్యత్వం చేర్పించుటకు కృషి చేయాలని సభ్యులను కోరారు. అనేక సంవత్సరాలుగా పూర్తి కాని మూసి ప్రక్షాళన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా ఆందోళన ద్వారా గుర్తు చేసినప్పటికీని ప్రక్షాళన పూర్తి చేయలేదని ఈ కారణంగా ప్రమాదం పెరుగుతు ఉన్నదని ఇప్పటికైనా కొత్తగా ఏర్పాటు అయిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రక్షాళన విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని ప్రక్షాళనను మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు, దీనికోసం కమ్యూనిస్టు పార్టీ ప్రజా ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు బోడిగే సుదర్శన్, సల్వాది రవీందర్,చొప్పరి వెంకటేష్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జాను, తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను ఘనంగా సన్మానించిన భువనగిరి బార్ ప్రెసిడెంట్ మరియు ఐలు జిల్లా అధ్యక్షుడు..





సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 07:నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను భువనగిరి బార్ ప్రెసిడెంట్ నాగారం అంజయ్య ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.అనంతరం యాదాద్రిభువనగిరి జిల్లా కోర్టు జిల్లాలోని రామన్నపేట ఇతర కోర్టు పెండింగ్ సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ..యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ కోర్టుల లో పెండింగ్ సమస్యలు పరిష్కారానికి తన వంతు సహాయం అందిస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది.వీరి వెంట అడ్వకేట్ రఘుపతి సైదులు బాలు తదితరులు పాల్గొన్నారు..

# నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను భువనగిరి బార్ ప్రెసిడెంట్ నాగారం అంజయ్య ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి సన్మానించడం జరిగింది



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 7. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను మర్యాద మర్యాదపూర్వకంగా కలిసి భువనగిరి బార్ ప్రెసిడెంట్ నాగారం అంజయ్య ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి లు శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం యాదాద్రిభువనగిరి జిల్లా కోర్టు జిల్లాలోని రామన్నపేట ఇతర కోర్టు పెండింగ్ సమస్యల గురించి చర్చించడం జరిగింది. వేముల వీరేశం మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ కోర్టుల లో పెండింగ్ సమస్యలు పరిష్కారానికి తన వంతు సహాయం అందిస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది వీరి వెంట అడ్వకేట్ రఘుపతి సైదులు బాలు తదితరులు పాల్గొన్నారు

# చికిత్స పొందుతున్న కొల్లాపూర్ నియోజక వర్గ వాసులను పరామర్శించిన "మంత్రి జూపల్లి"





- మంచి వైద్యం అందించాలని వైద్యులను కోరిన మంత్రి
- కొల్లాపూర్ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటాను
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: నిమ్స్ లోనీ ఏ ఐ జి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని ఆదివారం పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు అనంతరం ఆయన చికిత్స పొందుతున్న పెద్ద కొత్తపల్లి మండలం దేవుని తిర్మాలపూర్ గ్రామానికి చెందిన వెంకటయ్యను మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించి వారికి మనో దైర్యం కల్పించారు ఆయన ఆరోగ్యం పట్ల వైద్యులు ప్రత్యేక చొరువ తీసుకోవాలని ఆయన డాక్టర్లను కోరారు అలాగే గచ్చిబౌలి లోని ఏ ఐ జి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామానికి చెందిన వెంకటమ్మ ని మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు అండగా ఉంటానని ఆయన వారికి దైర్యం కల్పించారు అలాగే పాన్ గల్ మండలం తెల్లరాల్లపల్లి తాండ గ్రామానికి చెందిన గౌతమ్ రోడ్ ప్రమాదంలో గాయపడటం జరిగింది ఆ విషయం తెలుసుకున్న మంత్రి ఏ ఐ జి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించి వైద్యులను అడిగి వారి ఆరోగ్య పరిస్థతి గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి మనో దైర్యం కల్పించారు వైద్యులు ప్రత్యేక దృష్టి పెట్టాలనీ వారిని కోరారు అనంతరం మంత్రి తో పాటు రాష్ట్ర నాయకులు కొల్లాపూర్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటి ఇంటికి అయోధ్య రామాలయం అక్షింతల వితరణ కార్యక్రమం



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 7. యాదాద్రి భువనగిరి జిల్లా మండల కేంద్రంలోని ఈరోజు అయోధ్య రామాలయం లో శ్రీ రామ చంద్రమూర్తి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య నుండి శ్రీ రామ చంద్ర మూర్తి ప్రసాదంగా దేశంలోని ప్రతి గ్రామానికి రామాలయ అక్షింతలు చేరుకున్నాయి,అలాగే చాలా గ్రామాలలో వితరణ కూడా ప్రారంభం అయ్యింది. మన వలిగొండ మండలంలో కూడా రామాలయం నుండి మన మండల కేంద్రంలో ఈరోజు ఇంటి ఇంటికి తిరుగుతూ అక్షింతలు వితరణ కార్యక్రమం మొదలు పెట్టటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బోల్ల లలిత శ్రీనివాస్ గారు , దంతూరి సత్తయ్య గౌడ్, షిలోజు శ్రీరాములు, రాచకొండ కృష్ణ,భచ్చు శ్రీనివాస్, మారోజు అనిల్ కుమార్, అప్పిషెట్టి సంతోష్,చీకటి మల్ల హరిబాబు,రేగురి అమరేందర్, బుంగమట్ల మహేష్,మైసోల్ల మత్యగిరి, గోద శ్రీనివాస్, షీలా పాండు, అభిరామ్ హిందూ సంఘం నాయకులు బందువులు హాజరైనారు

# దినేష్ గార్డెన్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 07:ఆలేరు పట్టణ కేంద్రంలోని పూర్వ విద్యార్థుల (1999-2000 బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనం దినేష్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు.ఒకరికొకరి పరిచయాలు చేసుకొని చిన్ననాటి పాత జ్ఞాపకాలు నెమ్మరి వేసుకున్నారు.అనంతరం చదువు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో హరగోపాల్ బాబురావు,హనుమంత్ రెడ్డి రమాదేవి,పగడాల శ్రీనివాస్, కూళ్ల సిద్ధులు,బీజని బాలరాజు,సుధారాణి, క్రాంతి, సాగర్ దూడల,ప్రవీణ్,జూకంటి సిద్ధులు,ఇక్కరి శ్రీనివాస్, బబ్బురి కృష్ణ,ఎండి మహబూబ్ కుమార్, లక్కాకుల శీను,అంబాల మహేందర్,లక్ష్మీనారాయణ, ప్రశాంత్,భాస్కర్,రాజు,భవిత, వసంత, అమరావతి, సుధాకర్,తదితర మిత్రులు పాల్గొన్నారు.

# పరడ జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..




సి కే న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ : కట్టంగూర్ మండలంలోని పరడ గ్రామం జెడ్ పి హెచ్ ఎస్ పూర్వ విద్యార్థుల 1993బి98బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనం జెడ్ పి హెచ్ ఎస్ లో ఘనంగా నిర్వహించారు.ఒకరికొకరి పరిచయాలు చేసుకొని చిన్ననాటి పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు.అనంతరం చదువు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వారి అనుభవాలను వివరించారు హెడ్మాస్టర్ దామోదర్ రెడ్డి వారు విద్యార్థులకు మంచి ప్రవర్తనతో క్రమశిక్షణతో జీవించాలని మంచి సూచనలు వారి అనుభవాలను చెప్పడం జరిగింది యాదగిరి సారు వారు కూడా విద్యార్థులకు విద్యను నేర్పినగురువులను మర్చిపోనందుకు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు మొదట తల్లిని ఎంతో గౌరవంగా చూసుకోవాలని తర్వాత తండ్రిని చూడాలని తర్వాత గురువులని చూడాలని వారు ఎంతో మంచిగా విద్యార్థులకు బోధనలతో తమ అనుభవాలను విద్యార్థులకు చెప్పడం జరిగింది బిక్షమయ్య సారు వారు కూడా వారి అనుభవాలను విద్యార్థులకు చెప్పడం జరిగింది బండ రాంరెడ్డి సారు గారు వారు కూడా ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు అయిన సమ్మేళనానికి ఆహ్వానించినందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు ఎండి ఖాదర్ సారు విద్యార్థులకు గత రోజులను వివరించి వివరంగా తెలియజేశారు నిమ్మనగోటి కోటయ్య కట్టబక్కయ్య విద్యార్థులు %ఇ% సైదుల్ రెడ్డి, %ఎ% వెంకన్న %అ% వెంకన్న ,%ఎ% భాస్కరెడ్డి,%ణ% వెంకన్న, శ్రీను అజీజ్ శేకర్ రెడ్డి సైదులు శంకర్ శేకర్ రమేష్ సత్యనారాయణ రాములు లక్ష్మారెడ్డి శ్రీశైలం సైదులు సంజీవరెడ్డి హేమలత సునీత లక్ష్మి రేణుక సువర్ణ సరిత అరుణ సంధ్యారాణి తదితర మిత్రులు పాల్గొన్నారు.

# స్నేహమంటే ఇదేరా

- తోటి స్నేహితునికి వైద్య ఖర్చులు నిమిత్తం 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం .




సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట గల మినీ స్టేడియంలో ప్రతి రోజు క్రికెట్ ఆడే క్రీడాకారులు కల్లూరు పోలీసులు వారి తోటి ఉద్యోగులు కలిసి ప్రతిరోజు క్రికెట్ మిని స్టేడియంలో క్రికెట్ ఆడుతూ ఉంటారు. ఇది ఇలా ఉండగా డిసెంబర్ 31 వ, తారీకు న తన క్రికెట్ క్రీడాకారుడు బానోతు ఉపేందర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో ,విషయం తెలుసుకున్న కల్లూరు పోలీసులు, తోటి ఉద్యోగులు, వారి స్నేహితులు, మండల పరిధిలోని కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన భానోత్ ఉపేందర్ కు రోడ్డు ప్రమాదంలో కాలు విరగడం తో విషయం తెలుసుకున్న తన తోటి క్రికెట్ క్రీడాకారులు, కల్లూరు పోలీసులు తోటి ఉద్యోగులు,వైద్య ఖర్చుల నిమిత్తం 40 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి స్నేహభావాన్ని చాటుకున్నారు. అందులో భాగంగా ఉపేందర్ కోల్కునేంత వరకు తోటి స్నేహితుల సహాయం అన్నివేళలా ఉంటుందని వారు తెలిపారు . విషయం తెలుసుకున్న కొంతమంది కల్లూరు పోలీస్ వారికి ,తోటి ఉద్యోగులకు , వారి మిత్ర బృందానికిహర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పోలీసులు, తోటి ఉద్యోగులు, క్రికెట్ క్రీడాకారులు, వారి మిత్రబృందం ,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాగమయి దంపతులను సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్, జనవరి :7: సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయిదయానంద్ దంపతులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సన్మానించారు. తల్లాడలో వేమి శెట్టి నాగన్న వారి మిల్లు వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు వడ్డే రామారావు వారిని శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, దుండేటి వీరారెడ్డి, గణేశుల రవి, ఎర్రి నరసింహారావు, పైడిపల్లి రవి, మూకర ప్రసాద్, కోటగిరి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, కేతేపల్లి భాస్కర్ రావు, ధారా శ్రీను వాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, పొట్టేటి జనార్దన్ రెడ్డి, అనూమోలు కృష్ణ, రావుల గోపి గౌడ్, పాల్గొన్నారు.



## నేడే కలి అన్నం చేపల పులుసు యూట్యూబ్ దృశ్య కావ్యం విడుదల పోస్టర్ ఆవిష్కరణ



**సీకే న్యూస్ :జనగామ**కల్చరల్ క్రియేటివ్ ఛానెల్ (సిసిసి) జనగామ యూట్యూబ్ ఛానల్ లో కవులు కళాకారుల ఐక్యవేదిక ఆద్వర్యంలో మాజీ సైనికులు, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి రూపొందించి నటించిన కలి అన్నం చేపల పులుసు దృశ్యకావ్యం విడుదల పోస్టర్ ను ఆదివారం జనగామ పూసల భవన్ లో ఆవిష్కరించారు. ఈనెల 8న రఘునాథపల్లి మండలం మండెల గూడెం గ్రామంలో ముదిరాజ్ భవనంలో ప్రజల సమక్షంలో ఉదయం11గంటలకు యూట్యూబ్ లో విడుదల చేస్తారు. ఎల్ఇడి ద్వారా ప్రేక్షకులు వీక్షించే ఏర్పాట్లు చేసారు. ఈ దృశ్యకావ్యం అంతా మండల గూడెం గ్రామం, పరిసరాల్లోనే చిత్రీకరించారు. గ్రామ ప్రజల భాగస్వామ్యం ఉన్న ఈ దృశ్య కావ్యం అదే గ్రామ ప్రజల మధ్యలోనే విడుదల చేస్తారు. కార్యక్రమంలో మాజీ శాసనమండలి స్పీకర్ బండ ప్రకాష్, స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొంటారు.ప్రస్తుతం సమాజంలో కలి అన్నం మరిచామని ఇందులో అనేక రకాల పోషకాలు దాగి ఉన్నాయని, పాతతరం మనుషులు కలి అన్నం తిని ఎంతో అరోగ్యంగా ఉన్నారని, ఈనాటి తరానికి తిరిగి పరిచయం చేయడానికి కల్నల్ మాచర్ల బిక్షపతి మదిలో నుండి ఆవిర్భవించిన కార్యక్రమమే కలి అన్నం చేపల పులుసు కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని ప్రజలు అదరించాలని,సిసిసిజనగామ ఛానెల్ ను సబ్స్క్రైబ్ చేసుకోవాలని నిర్వహకులు కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజా వైద్యులు,పోతన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, దిశ కమిటీ మెంబర్ రావెల రవి, కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్,జి.వై.గిరి పౌండేషన్ జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం అయిలా సోమనర్సింహచారి, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, ఐక్యవేదిక వర్కింగ్ కమిటీ పొట్టబత్తిని భాస్కర్,జేఎస్కే ట్యూన్స్ సంగీత దర్శకులు చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ కుమార్, డాక్టర్ వేముల సదానందం, అంబాల శివనాథ్ గౌడ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, దర్శకుడు పన్నీరు విజయం, వీడియో గ్రాపర్ నేనావత్ దశరథ నాయక్,టిజివిపి జిల్లా అధ్యక్షులు పిట్టల సురేష్,పన్నీరు సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి.

- ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ కు వినతిపత్రం అందజేత.
- శంతన్ రామరాజు,తెలంగాణ ఉద్యమనేత,
- రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



**సీకే న్యూస్** :తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని తెలంగాణ ఉద్యమ నాయకులు శంతన్ రామరాజు అన్నాడు. ఆదివారంనాడు ఇదే అంశంపై మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ కు ఉద్యమకారులు వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా అవకాశం కల్పిస్తామన్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన నాలాంటి ఎందరో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆర్థికంగా చితికిపోయి శారీరకంగా, మానసికంగా కృంగి విలువైన సమయాన్ని ఉద్యమానికి ధార పోశామన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు మిగిలింది చీదరింలువు, ఛీత్కారాలు అవమానాలే అని వాపోయారు. పదేళ్ల బీఆరెస్ పాలనలో ఉద్యమ ద్రోహులు, ఉద్యమంలో మాఈపులు ఇమానం మోత మోగించిన దుర్మార్గులు పదవులు అనుభవిస్తుంటే మాలాంటి నిఖార్సయిన ఉద్యమకారులు మాత్రం కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగామని విచారం వ్యక్తంచేశారు. పదేళ్ల నిరంకుశత్వానికి పాతరేసి మార్పు కోరుకున్న తెలంగాణ సమాజంలో ఉద్యమకారులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించడంలో కీలక భూమిక పోషించారన్నారు. సోనియాగాంధీ ఆశీస్సులతో, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యడంలో ఉద్యమకారులమంతా మరో ఉద్యమమే చేశామన్నారు. ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్యమకారులు స్వాగతిస్తున్నారని సంతోషం వ్యక్తంచేశారు. ఈక్రమంలో తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా నిరాశా నిస్పృహలతో ఉన్న ఉద్యమకారులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, గ్రంధాల చైర్మన్లతో పాటు వివిధ శాఖలకు సంబంధించి జిల్లా స్థాయి డైరెక్టర్లు ఇతరత్రా పదవుల్లో ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈరోజు కాంగ్రెస్ గెలుపులోనే తమ భవిష్యత్తును, ఆత్మగౌరవాన్ని ఉద్యమకారులు చూసుకుంటున్నారన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ ఆధ్వర్యంలో ఉద్యమకారులకు సముచిత స్థానం లభిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

ఇంకా ఈకార్యక్రమంలో ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, సిరిపురం వీరన్న, గుంజె హన్మంతు, నారాయణ్ సింగ్, గంగాధరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు కూడా ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలి.

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం వీసం కృష్ణయ్యకి వినతి పత్రం అందజేసిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 07,**సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా సింగరేణి సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు కూడా ఇతర ఏరియాలలో ఇచ్చినట్లుగా ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం వీసం కృష్ణయ్య గారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు మంగీలాల్ మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ.ఎఫ్.టి.యు విజ్ఞప్తి మేరకు సింగరేణి వ్యాప్తంగా ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ లకు ఉచితంగా ఖాకీ యూనిఫామ్ ఏర్పాటు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామనీ అలాగే మణుగూరు లో కూడా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఖాకీ యూని ఫామ్ ఇచ్చే విషయంలో సదరు నూతన కాంట్రాక్టర్ కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు ఐ ఎఫ్ టి యు దృష్టికి వచ్చిందనీ ఖాకీ యూనిఫామ్ వలన ఇతర ఏరియాలలో రానీ ఇబ్బందులు మణుగూరులో ఎందుకు వస్తాయని కాంట్రాక్టర్ ఊహిస్తున్నారో తమకు అర్థం కావడం లేదన్నారు, దయచేసి



ఏరియా యాజమాన్యం చొరవ చూపి మణుగూరు ఏరియాలో కూడా ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లకు ఎలాంటి షరతులు లేకుండా కూడా ఖాకీ యూనిఫామ్ మరియు ఇతర వస్తువులు కూడా ఉచితంగా ఇచ్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు ఈ మేరకు కార్పొరేట్ అధికారులకు కూడా వినతి పత్రాలు అందజేయ నున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రామ్ అవతార్, డి సుధాకర్, ప్రభాకర్, భరత్, జి శ్రీను, వాసు, రబ్బాని, ప్రవీణ్, గఫార్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ కోశాధికారి రాజును సన్మానించిన అతని చిన్ననాటి మిత్ర బృందం



**సీ కే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి. శ్రీనివాస్ జనవరి.07** మెదక్ జిల్లా చేగుంట మండలనికి చెందిన తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ కోశాధికారి, తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు తొడుపునూరి రాజు గని, తెలంగాణ రాష్ట్ర ఫార్మసి కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైనందుకు మెదక్ జిల్లా చేగుంట మండలంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో నేడు 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన సభ ఏర్పాటు చేసుకొని తమ ప్రియ మిత్రుడు అయినటువంటి తొడుపునూరి రాజు దంపతులకు తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైనందుకు గజమాలతో సత్కరించి శాలువా కప్పి సంబరాలు చేసుకున్నారు. అలాగే వారి గత అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరి సుఖ సంతోషాలు పంచుకున్నారు. ఈ సభను ఉద్దేశించి తొడుపునూరి రాజు మాట్లాడుతూ నా చిన్ననాటి స్నేహితులు అందరూ కలిసి నన్ను సన్మానించినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. అలాగే ఎప్పుడూ ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ వారి కష్టసుఖాల్లో తోడుంటానన్నారు అయన అన్నారు, ఈ కార్యక్రమంలో కేశవరావు, పావని, ఇఫ్తాకర్, నాగరాజు, సిద్ధిరాం రెడ్డి, బలగం సినిమాలో నటించిన అనురాధ, ముత్యం, మాధవి మరియు పూర్వ విద్యార్థులందరూ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ పట్టాలు రద్దు చేయాలి

**పీర్జాదిగూడ నగరపాల సంస్థలో బయటపడ్డ డబుల్ బెడ్ రూమ్ పట్టాల భారీ కుంభకోణం**

**కొంతమంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇండ్లు అమ్ముకున్నారని ఆరోపణ**

**ఇల్లు లేని పేదల చెందాల్సిన ఇండ్లు సొంతం ఇల్లు ఉన్న వారి పేరు మీద పట్టాలు**

**కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన పట్టాలపై విచారణ చేసి గతంలో ఇచ్చిన పట్టాలని రద్దు చేయాలని కోరుతున్న బాధితులు**

**మేడిపల్లి,సీకే న్యూస్ :**విషయంలోకొస్తే పీర్జాదిగుడా నగరపాలక సంస్థ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లో భారీ కుంభకోణం జరిగినట్టు ఆధారాలు తో సహా బయటికి వచ్చాయి 2016 లో డబుల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తు చేసుకున్న ఎంతో మందిలో నిజమైన అర్హులకు రాకుండా సొంత ఇల్లు కలిగి ఉండి వారి పేరు మీద ప్రాపర్టీ టాక్స్ ఉన్న వారికి ఎంతో మంది ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నవారికి ఇలా ఎంతోమంది ఉన్నతమైన వారికి ఈ డబుల్ బెడ్ రూమ్ పట్టాలు అందించడం అంతటా ఆసక్తిగా నెలకొంది మేడిపల్లి మండలం ఎమ్మార్వో గ వద్ద కూడా వెరిఫికేషన్ చేసిన రిపోర్టు లేకపోవడం తో అసలు ఈ డబుల్ బెడ్ రూంలో ఇండ్ల పంపకాలలో పారదర్శకత ఎంత ఉందో అర్థమౌతుంది ఎలాంటి వెరిఫికేషన్ చేయకుండా కేవలం కొంతమంది పార్టీ అనుచరులకి మరి కొంతమంది డబ్బు ఉన్నవారికి సొంతం ఇల్లు కలిగి ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని అమ్ముకున్నారని అర్థమవుతుంది అయితే పిర్జాదిగూడ నగరపాల సంస్థలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పర్వతపూర్ గ్రామం సర్వేనెంబర్ 1, 10, 11 లో నిర్మించారు అప్పటికే ఆ సర్వే నెంబర్లలో ఆ గ్రామానికి చెందిన పేదలకి 2001లో 60 గజాల ప్లాట్ల లెక్క అప్పుడున్న అధికారులు సర్పంచ్ కేటాయించడం జరిగింది. అయితే వారు ఇల్లు నిర్మించుకునే క్రమంలో అధికారులు అడ్డుకొని ఎన్నోసార్లు వారి ఇండ్లను కూల్చివేశారు 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక 2016 లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఇట్టి స్థలాన్ని పరిశీలించడానికి వచ్చిన అప్పటి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి పర్వతపూర్ గ్రామవాసులు 60 గజాల ప్లాట్ల కోల్పోయిన వారు కొన్ని నెలలు నిరసన వ్యక్తం చేశారు వారికి అప్పటి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి తర్వాత పర్వతపూర్ వాసులకే ఇస్తామని



చెప్పి హామీ ఇచ్చారు అయితే 2023 మళ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్లు పట్టాలు అంటూ కొత్త నాటకానికి తెరదీసి ప్లాట్లు కోల్పోయిన బాధితుల కాకుండా పై విధంగా ఎంతోమంది సొంతం ఇల్లు ఉన్నవారికి కొంతమంది కార్పొరేటర్లు అమ్ముకున్నారని నిజమైన ప్లాట్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని పర్వతపూర్ గ్రామవాసులు నిరసన తెలియజేస్తూ ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వారు కరోన సమయంలో ఎక్కడ ఆశ్రమం లేక కొన్ని ఏళ్లుగా ఈ డబుల్ బెడ్ రూమ్ లలో నివసిస్తున్నారు వారిపై అనేకమార్లు పోలీసులు రెవిన్యూ వాళ్లు దాడులు చేస్తూ వారికి కరెంట్ కనెక్షన్ లేకుండా నీటి సదుపాయం లేకుండా ఎన్నో ఇబ్బందులు కలగజేసినప్పటికీ వారు అక్కడే నివసిస్తూ డబుల్ బెడ్ రూమ్ లో జరిగిన అవినీతిని బయట తీయడం కోసం సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకొని వారికున్న పరిజ్ఞానంతో ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన అవినీతిని బయటకు తీశారు వారిపై మరొక్కసారి పీర్జాదిగుడా మేయర్ కుట్రజేసే ప్రయత్నంలో భాగంగా ఎవరైతే సొంత ఇళ్ళు కలిగి ఉండి డబుల్ బెడ్ రూమ్ పట్టాలు కొన్నారో వారందరినీ మరొకసారి వారిపై ఉసిగొలుపుతూ గందరగోళం ఏర్పాటు చేసి గొడవలు సృష్టించి ఇప్పుడు నడుస్తున్న ప్రజా ప్రభుత్వం పై కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేసే విధంగా ప్రయత్నాలు చేస్తా ఉన్నారు దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్వతపూర్ గ్రామంలో పీర్జాదిగూడ లోని జరుగుతున్న అవినీతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ప్లాట్లు కోల్పోయిన వారికి న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేయాలని వారు కోరుతున్నారు గతంలో పర్వతపూర్ గ్రామ వాసులు చేసిన ఈ ఉద్యమానికి స్వయానా రేవంత్ రెడ్డి గారు వచ్చి మాట్లాడిన విషయాలు మరొకసారి వారు గుర్తు చేస్తూ వారికి తగిన న్యాయం చేయాలని వారు కోరుతున్నారు

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## కశ్మీరు నేలను గెలిచారు.. హృదయాన్ని ఎవరు గెలవాలి!

"కశ్మీర్‌ను ఆధ్యాత్మిక ఔన్నత్యంతోనే జయించగలం. సైనిక బలంతో ఎప్పటికీ జయించలేం" ... దాదాపు 900 ఏళ్లనాడు కశ్మీర కవి కల్హణుడు అన్న మాటలవి. 75 ఏళ్ల ఆధునిక కశ్మీరు చరిత్రలో ఆధ్యాత్మిక ఔన్నత్యం అంతంత మాత్రంగా, బలప్రయోగం కొండొంత మాత్రంగా కనపడుతోంది. అందుకే జన హృదయాలపై గెలుపు దక్కటం లేదు. ఆర్టికల్ 370ని రద్దుచేయటంతో కశ్మీరులో కొత్త అధ్యాయం మొదలవుతుందన్న ఉహాగానాలు చాలా వచ్చాయి. సుప్రీంకోర్టు ఇటీవల ఆ రద్దుని సమర్థించటంతో ప్రధాన రాజకీయ స్రవంతిలో కశ్మీరు కరిగి పోతుందన్న ప్రకటనలు కోకొల్లలుగా వచ్చాయి. ఏ బలగాలను దృష్టిలో పెట్టుకుని కల్హణుడు ఆ మాటలు అన్నాడో కచ్చితంగా చెప్పలేకపోయినా ఒకటి మాత్రం స్పష్టం. అప్పటికి కశ్మీరుకు ముస్లిం దాడుల భయం లేదు. హిందూ రాజులను దృష్టిలో ఉంచుకునే కల్హణుడు ఆ వ్యాఖ్యలు చేసి ఉంటాడు. అప్పటికే కశ్మీరు సాంస్కృతికంగా కొంత విశిష్టతను సంతరించుకుంది. 1100ల నాటికి దేశవ్యాప్తంగా స్థానిక భాషల ఆధిక్యత ఆరంభమైంది. ఆ భాషల్లో సాహిత్య సృష్టి మొదలైంది. నన్నయ్య తెలుగు మహాభారత రచనే ఇందుకు నిదర్శనం. పలు రాష్ట్రాల ప్రత్యేక అస్తిత్వానికి అవసరమైన పునాదులు స్థానిక భాషలతోనే మొదలయ్యాయి. విశిష్ట భాష, సంస్కృతి లేకపోతే రాష్ట్రాల ఏర్పాటు వాదనలే తలెత్తేవి కావు. సంస్కృతులు ఎప్పుడూ ఆధ్యాత్మిక ఔన్నత్యాలకే ప్రభావితం అవుతాయి. బలప్రయోగాలతో రాజకీయాధికారం పొందొచ్చు. సాంస్కృతిక ఔన్నత్యాన్ని మాత్రం సాధించలేం. ఈ ఔన్నత్యానికి ఎన్ని అర్థాలైనా చెప్పుకోవచ్చు. భావాల బలంతో ప్రజలను ఒక కొత్త ధార్మికత, నాగరికతలోకి తీసుకువెళ్లటమే ఆధ్యాత్మిక ఔన్నత్యం అనుకుంటే కశ్మీరులో ఒకనాడు అది శాంతియుతంగా జరిగింది. సూఫీ ప్రవచనాల ప్రభావంతో కశ్మీరు సమాజం ఇస్లాంవైపు మొగ్గింది. శైవ మత సంప్రదాయాలతో వీధి పోరాటాలు చేసి ఇస్లాం అక్కడ పాదుకోలేదు. అందుకే అక్కడ సమ్మిళిత సంస్కృతి బలపడింది. కశ్మీరు పండితులెందరో ఇస్లాంని స్వీకరించారు. స్వీకరించని పండితులను అణగదొక్కలేదు. సమాజంలో వాళ్లూ కీలక పాత్ర పోషించారు. షేక్‌అబ్దుల్లా కుటుంబమూ ఒకనాడు పండిత వర్గానికి చెందిందే. సుప్రీం తీర్పును అనూహ్యం అనలేం. వాదనలప్పుడే ఆ సూచనలు కనిపించాయి. నాలుగేళ్ల సమయాన్ని తీసుకుని ఇచ్చిన ఆ తీర్పుపై సమర్థనలూ విమర్శలూ కూడా ఎక్కువగానే ఉన్నాయి. 70 ఏళ్ల పాటు ఉనికిలో ఉన్న రాష్ట్రాన్ని ప్రజల సమ్మతితో సంబంధం లేకుండా రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా హఠాత్తుగా మార్చివేయటం సాంకేతికంగా తప్పుకాక పోవచ్చు. సంక్లిష్ట సమస్యలపై న్యాయస్థానాల తీర్పులు ప్రజల్లో గట్టి అంగీకారాన్ని తీసుకురాగలిగితే అంతకన్నా సంతోషం ఉండదు. ఎన్నో సందర్భాల్లో అది జరగలేదు. అందుకే మెరుగైన పరిష్కారం కోసం జరిగే చర్చలనూ, చేపట్టే చర్యలనూ నిలువరించే శక్తి ప్రజాస్వామ్యంలో ఏ తీర్పుకూ ఉండదు. రిజర్వేషన్లు 50శాతం మించకూడదనీ రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని మార్చకూడదనీ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను తప్పుపడుతూ ఎన్నో విమర్శలు ఇప్పటికీ వస్తూనే ఉన్నాయి. కశ్మీరును భారత్‌లో కలిసిపోయేటట్లు చేయటమే ఆర్టికల్ 370 రద్దు లక్ష్యమైతే దాన్ని సాధించటమే ఇప్పుడు కేంద్రం ముందున్న పెద్ద సవాల్. కల్హణుడు చెప్పినట్లుగా దేశం ముందు రెండే మార్గాలున్నాయి. ముస్లిం విద్వేషాన్ని పక్కనపెట్టి ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని ప్రదర్శించి కశ్మీరు పౌరసమాజంతో చర్చలు జరపటం మొదటిది. రెండోది బలప్రయోగం. కశ్మీరుకు బలప్రయోగం కొత్త కాదు. ఆధునిక కశ్మీరులో బలప్రయోగ దశలే ఎక్కువ. ఆధ్యాత్మిక ఔన్నత్యంతో కూడిన విలువలను కశ్మీరు రాజకీయాల్లో చూపించిన ఘటనలు చాలా తక్కువ. మొదట్లో ఆ దిశగా ప్రయత్నాలు జరిగినా క్రమేపీ అవి క్షీణించాయి. రాజకీయ అవసరాలు, అవకాశవాదాలు, సంకుచిత భావజాలాలు ప్రేరేపించిన మొండితనంతో బలప్రయోగం కశ్మీరులో నిత్యకృత్యమై పోయింది. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీరీ హృదయం కొత్తగా గాయపడలేదు. రద్దు నాటికే అది అలంకార ప్రాయంగా ఉంది. 1954 నుంచి తీసుకు వచ్చిన 28 రాజ్యాంగ ఉత్తర్వులతో 262 కేంద్ర చట్టాలను కశ్మీరులో అమల్లో పెట్టారు. కశ్మీరు సమస్యను లోతుగా విశ్లేషించిన సుమంత్రబోసు చెప్పినట్లు 1975 నాటికే ఆర్టికల్ 370 డొల్లగా మారింది. కశ్మీరు తొలి ప్రభుత్వాధినేత షేక్‌అబ్దుల్లాని అరెస్టు చేసిన తర్వాత 1954లో తీసుకొచ్చిన రాజ్యాంగ ఉత్తర్వుతోనే స్వయం ప్రతిపత్తి చాలావరకు అంతరించి పోయింది. 1957 జనవరి 26న అమల్లోకి వచ్చిన రాష్ట్ర రాజ్యాంగం భారత యూనియన్‌లో జమ్మూకశ్మీరును అంతర్భాగంగా పేర్కొంది. ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అఖిల భారత అధికారులను కశ్మీరులో నియమించటానికి అక్కడి అసెంబ్లీ 1958లో ఆమోదం తెలిపింది. ఇక 1965లో జమ్మూకశ్మీరు రాజ్యాంగానికి చేసిన సవరణలతో ఇతర రాష్ట్రాలతో అది దాదాపుగా సమానమైపోయింది. గవర్నర్ల నియామకం అమల్లోకి వచ్చింది. లోక్‌సభ సభ్యులను ఎన్నుకునే పద్ధతినీ ప్రవేశపెట్టారు. అప్పటివరకూ అసెంబ్లీయే లోక్‌సభకు సభ్యులను నామినేట్ చేసేది. 356, 357 అధికరణాలను కూడా వర్తింప చేశారు. రాష్ట్ర అంశాలపై కేంద్రం చట్టాలు చేసే పరిధిలోకి (ఆర్టికల్ 249) కశ్మీరును తీసుకువచ్చారు. కశ్మీరుకు స్వయం ప్రతిపత్తి కల్పించటం చారిత్రక మహాఘోరమన్న విమర్శలు ఈనాటివి కావు. ఆ విమర్శల్లో సహేతుకత ఉన్నా లేకపోయినా ఒక విషయాన్ని మాత్రం కొట్టేయలేం. అసలు ఆ ప్రతిపత్తే లేకపోతే కశ్మీరు భారత్‌లో విలీనం అయ్యేదే కాదు. మహాఘోరం ఏదైనా ఉంటే విలీనం తర్వాత కశ్మీరుపై ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చూపించక పోవటమే! 1947 అక్టోబరు 26న కశ్మీరు విలీనంపై మహారాజు హరిసింగ్ సంతకం చేశారు. అంతకుముందు పాక్‌తో యథాతథ ఒడంబడిక చేసుకున్నా గత్యంతరంలేని పరిస్థితుల్లో భారత్ సైన్య సహకారాన్ని కోరారు. రక్షణ, విదేశీ, కరెన్సీ%--%కమ్యూనికేషన్ల వ్యవహారాల్లో మాత్రమే కేంద్రానికి అధికారాలు ఉంటాయని విలీన ఒప్పందంలో పేర్కొన్నారు. దీన్ని స్పష్టంచేస్తూ 1949 అక్టోబరులో రాజ్యాంగంలో ఆర్టికల్ 306ఎ ను పొందుపర్చారు. 306ఎ స్థానంలో ఆర్టికల్ 370ని 1952లో ప్రవేశపెట్టారు. ఏదైనా కేంద్ర చట్టాన్ని జమ్మూకశ్మీరుకు వర్తింపచేయటానికి ఆ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తప్పనిసరి చేశారు. ఇవన్నీ ఎందుకు చేశారు? ముస్లింలను సంతృప్తిపరచటానికే ఇవన్నీ చేశారని చెప్పుకోవటం చాలా తేలిక. కానీ అప్పటి పరిస్థితులు చాలా భిన్నమైనవి. కశ్మీర్ సమస్య అనేక సంక్లిష్టతలతో కూడినది. దేశ విభజనప్పుడు అనుసరించిన పద్ధతులను కశ్మీరు ప్రజలు తిరస్కరించి మరీ భారత్‌లో చేరారు. ఒక మతానికి చెందిన ప్రజల సంఖ్యని బట్టి ఆయా జిల్లాలు, ప్రాంతాల సరిహద్దులను నిర్ణయించి భారత్%--%పాక్‌ల్లో కలిపారు. అందుకే ఎన్నో ఐక్యతలను కలిగినప్పటికీ బెంగాల్, పంజాబ్‌లను మతప్రాతిపదిక మీద నిట్టనిలువుగా చీల్చారు. ఇదే సూత్రాన్ని జమ్మూకశ్మీరుకు అన్వయిస్తే కశ్మీరులోయతో పాటు జమ్మూ, లద్దాఖ్ ప్రాంతాలు కూడా భారత్‌లో విలీనమయ్యేవి కావు. మూడుచోట్లా సంఖ్యాపరంగా ముస్లింలకే ఆధిక్యం ఉండేది. నికరంగా భారత్‌కు నాలుగైదు జిల్లాలు మాత్రమే వచ్చేవి. వ్యాపారం, బంధుత్వం, మతం, సంస్కృతి, భౌగోళికం.. ఇలా దేన్ని తీసుకున్నా పశ్చిమ పంజాబ్‌తోనే కశ్మీరు ప్రజలకు ఎక్కువ సాన్నిహిత్యం ఉండేది. ఈ పరిస్థితుల్లో పాక్‌తో కలిసిపోవటం చాలా సులువు. కానీ అది జరగలేదు. దానికి షేక్‌అబ్దుల్లా సారథ్యంలోని నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించిన పాత్ర చాలా ఉంది. పాక్ ప్రేరిత సాయుధులు కశ్మీరులోకి చొచ్చుకు వచ్చినప్పుడు భారత సైన్యానికి చేదోడుగా నేషనల్ కాన్ఫరెన్స్ నిలిచింది. కాంగ్రెస్‌తో సన్నిహితంగా మెలిగే నేషనల్ కాన్ఫరెన్స్ భారత్‌వైపు మొగ్గు చూపించేది. దీన్ని కూడా పరిగణించి భారత్‌లో విలీనానికి మహారాజు సుముఖత చూపారు. పాక్‌తో కలవటానికి ఎన్నో అనుకూలతలు ఉన్న ప్రాంతం కాబట్టి షరతులతో కూడిన విలీనానికి అంగీకరించారు. గవర్నర్ జనరల్ మౌంట్‌బాటన్ కూడా ప్రజాభిప్రాయానికి లోబడే కశ్మీరు విలీనంపై తుది నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. ఆ షరతుతోనే విలీనానికి ఆమోదం తెలిపారు. ప్రజాభిప్రాయం అనుకూలంగా ఉందనే అంచనాతో ప్లెబిసైట్‌కు నెహ్రూ అంగీకరించారు. ఐరాసకు ఆ భరోసాతోనే కశ్మీరు సమస్యను నివేదించారు. ఇంతటి సానుకూలత నాలుగేళ్లకే మారిపోవటం మొదలైంది. మూర?పు ముస్లిం వ్యతిరేకతతో కశ్మీరు స్వయం ప్రతిపత్తిని రద్దుచేయాలంటూ తలెత్తిన డిమాండ్లు రాజకీయ వాతావరణాన్ని మార్చివేశాయి. మరోవైపు షేక్‌అబ్దుల్లా ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక భూసంస్కరణలు భూస్వాముల్లో మంటలు పుట్టించాయి. స్వయం ప్రతిపత్తి రద్దు ఆందోళనలకు భూస్వాములు, సంస్థానానికి చెందిన మాజీ అధికారులు మద్దతు పలికారు. అన్ని వైపులనుంచీ ఒత్తిడులు రావటంతో స్వతంత్రంగా ఎందుకు ఉండకూడదనే ఆలోచనలు షేక్‌అబ్దుల్లా చేశారు. ఆ తర్వాతి పరిణామాలతో షేక్‌అబ్దుల్లాని అరెస్టు చేశారు. ఇక అప్పటి నుంచి ఢిల్లీ అనుకూల ప్రభుత్వాలు కశ్మీరులో కొలువుతీరాయి. ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించలేదు. అసంతృప్తితో ఉన్న ప్రజలను అదుపు చేయటానికి బలప్రయోగాలనే ఎంచుకున్నారు. విఫల ప్రభుత్వాలతో విసిగిన ప్రజలను పాక్ ఎగదోసింది. రకరకాల లక్ష్యాలతో తీవ్రవాదులు పుట్టుకొచ్చారు. 1990ల నుంచి 2005 వరకూ వేలమంది హతులయ్యారు. ఆ తర్వాత పరిస్థితి కొంత మెరుగుపడినా తగిన న్యాయం జరగలేదన్న భావన తొలగిపోలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర హోదానే రద్దుచేయటం, ఉద్యోగాలు, ఆస్తుల కొనుగోలు విషయంలో రక్షణలను తొలగించటం ఆ భావనను మరింత పెంచుతోందనే సమాచారమే వస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే తాము మరింత ఓడిపోతున్నామనే భావనలోనే కశ్మీరీయులు ఉండిపోతారు. అప్పుడు కల్హణుడు చెప్పినదే నిజమవుతుంది. లక్షల సైన్యం నేలను గెలుస్తుంది. హృదయాలను గెలవలేదు.

# యుక్తవయసులోనే రక్తపోటు, మధుమేహం సమస్యలు

## అనారోగ్యకర ఆహారం, జీవనశైలి దుష్ఫలితాలు

## కొలన్ లేదా రెక్టమ్ కేన్సర్ ముప్పు



వయసు మీద పడుతుంటే అనారోగ్య సమస్యలు పలకరిస్తుండడం సహజం. కాల క్రమేణా కణాల నష్టం కారణంగా ఇవి తలెత్తుతాయి. అంటే, యుక్త వయసులో ఉన్న వారికి వ్యాధుల ముప్పు ఉండదని కాదు. అనారోగ్యకర జీవనశైలి కారణంగా కొన్ని రకాల వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం యువతీ యువకులకు సైతం ఉంటుంది.

**రక్తపోటు**

రక్తపోటు ఆరోగ్యవంతులైన వారిలో 120/80 ఉండాలి. అయితే, దీనిని మించి అధిక రక్తపోటుకు గురైతే మాత్రం అది గుండె ఆరోగ్యాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె పోటు లేదా బ్రెయిన్ స్ట్రోక్ రిస్క్ ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కుటుంబంలో గుండె జబ్బుల చరిత్ర ఉంటే చిన్న వయసులోనే వారసుల్లో ఇవి కనిపించొచ్చు. ఇటీవలి కాలంలో మనం 40–50 ఏళ్ల మధ్యలో సెలబ్రిటీల మరణాలు చూస్తున్నాం. యువతీ యువకులు డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిపోవడం కనిపిస్తోంది. గుండెకు సంబంధించి ఎక్కువ ముప్పు కలిగించే వాటిల్లో అధిక రక్తపోటు ఒకటి. అందుకే కనీసం మూడు లేదా ఐదు నెలలకు ఒకసారి బీపీ చెక్ చేయించుకోవాలి.

**టైప్ 2 మధుమేహం**

టైప్ 2 మధుమేహం రిస్క్ కూడా యువతీ యువకుల్లో పెరుగుతోంది. 14 నుంచి 25 ఏళ్ల వయసులోపు వారిలో ఈ కేసులు 20 శాతం పెరిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. మధుమేహం బారిన పడిన వారు దీన్ని నియంత్రణలో పెట్టుకోకపోతే అది శరీరంలోని కీలక అవయవ వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**ఆస్టియో పోరోసిస్**

చిన్న వయసులో ఎముకల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. 35 ఏళ్లకు వచ్చిన తర్వాత ఎముకలు ఈ సాంద్రతను క్రమంగా కోల్పోతుంటాయి. ఆస్టియోపోరోసిస్ సమస్య బారిన పడిన వారిలో ఇది మరింత వేగంగా జరుగుతుంది. అంటే ఎముకలను బలహీన పరుస్తుంది. దీంతో ఫ్రాక్చర్ల ముప్పు పెరుగుతుంది. జారి పడిపోయినా, బ్యాలన్స్ తప్పినా ఫ్రాక్చర్ల బారిన పడుతుంటారు. సాధారణంగా 50 ఏళ్ల పైబడిన వారిలో ఈ రిస్క్ ఎక్కువ. కానీ నేటి జీవనశైలితో 30, 40 ఏళ్లల్లోనూ దీని బారిన పడుతున్నారు.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, రోజువారీ వ్యాయామం చేస్తూ నిశ్చలమైన జీవనశైలికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర వినియోగాన్ని తగ్గించాలి. పీచు పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మద్యపానం, సిగరెట్లకు స్వస్తి చెప్పాలి. ఏడాదికోసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్యల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు.

**బవెల్ కేన్సర్**

**దీన్నే పేగు కేన్సర్ అని కూడా అంటారు. చిన్న పేగు, పెద్ద పేగు, పురీష నాళం (రెక్టమ్)లో ఎక్కడైనా ఇది రావచ్చు. దీనికి కచ్చితమైన కారణాలను ఇప్పటికీ గుర్తించలేదు. కాకపోతే అతిగా మద్యం సేవించే వారు, ఫైబర్ లేని ఆహారం తీసుకునే వారికి రిస్క్ ఎక్కువని పలు అధ్యయనాల్లో గుర్తించారు. ఎక్కువగా యుక్తవయసులో వారు దీని బారిన పడుతున్నారు. 1950ల్లో పుట్టిన వారితో పోలిస్తే 1990ల్లో పుట్టిన వారికి దీని రిస్క్ రెట్టింపు ఉంటుందట.**



**35 శాతం మందికి బీపీ**

**ఐసీఎంఆర్ నివేదిక వెల్లడి**

**కొంత మెరుగ్గా తెలుగు రాష్ట్రాల పరిస్థితి**

# దేశ జనాభాలో 11 శాతం మందికి మధుమేహం

దేశంలో మధుమేహ బాధితుల సంఖ్య వేగంగా పెరిగిపోతోందని, బీపీ బాధితులు కూడా ఎక్కువేనని ఇండియాస్ మెటబాలిక్ హెల్త్ రిపోర్ట్ (ఐసీఎంఆర్) వెల్లడించింది. జనాభాలో 11 శాతం మందికి మధుమేహం ఉందని పేర్కొంది. మరో 15 శాతం మంది ప్రీడయాబెటిక్ స్టేజిలో ఉన్నారని తెలిపింది. బీపీతో బాధపడుతున్న వారి సంఖ్య తక్కువేం కాదని, మొత్తంగా 35.5 శాతం మంది రక్తపోటు బాధితులేనని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయని తెలిపింది. ఈ పరిశోధనా ఫలితాలను లాన్సెట్ జర్నల్ కూడా ప్రచురించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో అసాంక్రమిక వ్యాధుల భారాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యయనం చేపట్టినట్లు ఐసీఎంఆర్ శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగా 1,13,043 మంది నుంచి నమూనాలు సేకరించి, విశ్లేషించామని వివరించారు. ఈ నివేదిక ప్రకారం.. మధుమేహం, బీపీ బాధితుల విషయంలో తెలుగు రాష్ట్రాల పరిస్థితి కొంతవరకు మెరుగ్గానే ఉందని చెప్పారు. మధుమేహ బాధితులు ఎక్కువగా గోవా, పుదుచ్చేరి, కేరళ, చండీగఢ్, ఢిల్లీలలో ఉన్నారని, ఈ జాబితాలో తెలంగాణ 17వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచాయని తెలిపారు. తెలంగాణలో 9.9 శాతం, ఏపీలో 9.5 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారని చెప్పారు.



# ఫోటోషూట్‌లో సాక్షి వైద్య గార్జియస్ లుక్స్!

# ఈగల్ కు, కమల్ సినిమాతో లింక్?



2023 స్టార్టింగ్ లో చిరంజీవి వాల్తేరు వీరయ్యలో గెస్ట్ రోల్ లో అలరించిన రవితేజ.. ఆ తర్వాత టైగర్ నాగేశ్వరరావు, రావణాసుర మూవీలో ప్రేక్షకుల ముందుకు వచ్చారు టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ.. వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద మూవీ రిజల్ట్ తో సంబంధం లేకుండా దూసుకెళు _న్నారు. 2023 స్టార్టింగ్ లో చిరంజీవి వాల్తేరు వీరయ్యలో గెస్ట్ రోల్ లో అలరించిన రవితేజ.. ఆ తర్వాత టైగర్ నాగేశ్వరరావు, రావణాసుర మూవీలో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. కానీ అవి నిరాశపరిచాయి. ప్రస్తుతం ఆయన ఈగల్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 13వ తేదీన విడుదల కానుంది. వెంకటేశ్ సైంధవ్ కూడా అదే రిలీజ్ కానుంది. బాక్సాఫీస్ వద్ద గట్టిపోటీ ఉన్నా రిలీజ్ విషయంలో తగ్గేదేలా అన్నట్లు.. ప్రమోషన్లలో స్పీడ్ పెంచుతున్నారు మేకర్స్. అయితే సంక్రాంతికి మహేశ్ గుంటూరు కారం, నాగార్జున నా సామిరంగా వంటి కమర్షియల్ సినిమాలు రిలీజ్ అవుతుండడంతో రవితేజ ఫ్యాన్స్ కాస్త ఆందోళన చెందుతున్నారు. మాస్ యాక్షన్ మూవీ ఈగల్ రిజల్ట్ పై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ అనుమానాలకు ఈగల్ డైరెక్టర్ కమ్ ఎడిటర్ కార్తీక్ ఘట్టమనేని క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. విలక్షణ నటుడు కమల్ హాసన్ నటించిన విరుమాండి (పోతురాజు) సినిమాతో ఈగల్ ను లింక్ చేస్తున్నారు. 2004లో కమల్ డైరెక్షన్ లో తమిళంలో తెరకెక్కిందీ సినిమా. తెలుగులో పోతురాజుగా డబ్ అయింది. అయితే ఈ మూవీ రేష్ మ్యాన్ ఎఫెక్ట్ (టిపికల్ స్క్రీన్ ప్లే)తో తెరెకెక్కింది. అంటే ఒకే ఇన్సిడెంట్ ను మూడు పాత్రల్లో వేర్వేరు యాంగిల్స్ లో చూపిస్తారు మేకర్స్. అలా మూడు సన్నివేశాలను చూసిన ప్రేక్షకులకు ఏది నిజమో ఏది అబ్బద్ధమో అర్థం చేసుకునేందుకు పరీక్ష పెట్టడమే ఈ ఎఫెక్ట్ ప్లాన్. సూర్య తో మణిరత్నం తెరకెక్కించిన యువ సినిమాలో కూడా ఈ రకమైన నెరేషన్ నే ఉపయోగించారు. ఇప్పుడు ఈగల్ లో కూడా కార్తీక్ ఇదే విధంగా స్టోరీని నెరేట్ చేశారట. మాస్ ను మిస్ చేయకుండా సక్సెస్ ఫుల్ గా సినిమా తెరకెక్కించారట. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్, పోస్టర్స్ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకునేలా చేశాయి. సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో రవితేజతోపాటు అనుపమ పరమేశ్వరన్, కావ్య తాపర్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. నవదీప్, అవసరాల శ్రీనివాస్, వినయ్ రాయ్, సునీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబోట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# స్టెల్లార్ బ్యూటీ నోరా ఫతేహి మెరిసే క్లిక్‌లు!

# షాకింగ్: మరో యంగ్ హీరో బీస్ట్ అవతార్



మ్యాకో మ్యాన్ లుక్ కి ట్రాన్స్ ఫామ్ అవ్వడం అంటే అంత ఈజీ కాదు. కఠోరమైన శిక్షణ అవసరం. కఠిన ఆహార నియమాల్ని పాటించాలి. వీటన్నిటికీ మించి సమయపాలన, నోరు కట్టేసుకుని పద్ధతి ప్రకారం తిండి పదార్థాల్ని ఎంపిక చేసుకుని తినాలి. అయితే మన హీరోలు సినిమా కోసం ఏం చేయడానికైనా రెడీ. కఠినమైన ఆహార నియమాలు పాటిస్తూనే నిరంతరం జిమ్ చేస్తూ స్టార్లు చాలా శ్రమిస్తున్నారు. గొప్ప క్రమశిక్షణతో అనుకున్నది సాధించుకుంటున్నారు.

ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్, దగ్గుబాటి రానా వీళ్లంతా బీస్ట్ అవతార్ లతో మెప్పించారు. యువహీరోల్లో నితిన్, అఖిల్, నాగశౌర్య, ప్రిన్స్, నవదీప్ ఇప్పటికే భీకరమైన లుక్ కి మారి ఆశ్చర్యపరిచారు. ఇప్పుడు ఇదే జాబితాలో మరో హీరో చేరాడు. అతడు నిఖిల్ సిద్ధార్థ్. ఏ ఇతర హీరోతో పోల్చినా సెలక్టివ్ స్క్రిప్టులతో యూనిక్ నెస తో ఆకట్టుకుంటున్న మేటి హీరోగా నిఖిల్ మెప్పిస్తున్నాడు. కెరీర్ పరంగా గ్రిప్ పెంచుకుని ముందుకు సాగుతున్న నిఖిల్ 'కార్తికేయ 2' రూపంలో పాన్ ఇండియా హిట్ కూడా అందుకున్నాడు. ఇప్పుడు నిఖిల్ కి ఇటు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, అటు ఉత్తరాదినా భారీ ఫాలోయింగ్ ఏర్పడింది. దానికి తగ్గట్టే ఇటీవల అతడి ఎంపికలు కూడా మరింతగా మారిపోయాయి.

%ూశ్రీంశీ =ఘు౦% - వెంకటేష్ 75వ చిత్రం నా అదృష్టం: నిర్మాత వెంకట్ బోయనపల్లి నెక్ట్స్ లెవల్ కి చేరాల్సిన టైమ్ ఇది. అందుకే ఇప్పుడు భారీతనం నిండిన యాక్షన్ సినిమాలో నటిస్తున్నాడు. ఇది వారియర్ కథాంశం నేపథ్యంలో రక్తి కట్టించబోతోంది. స్వయంభు అంటూ ఇప్పటికే మోస్ట్ పవర్ ఫుల్ టైటిల్ ని లాక్ చేసాడు. ఇటీవల షూట్ బిగిన్స్ అని కూడా ప్రకటించేసారు. ఇప్పటికే నిఖిల్ ఎంపిక చేసుకున్న పాత్రకు తగ్గట్టుగా తన రూపాన్ని కూడా మార్చుకున్నాడు. తాజాగా అతడి మ్యాకో రూపం రివీలైంది. ఇన్ స్టాలో నిఖిల్ షేర్ చేసిన ఈ ఫోటోగ్రాఫ్ ని బట్టి అతడు ఈ కొత్త లుక్ కోసం ఎంతగా శ్రమించి ఉంటాడో అర్థం చేసుకోవచ్చు. అతడి ఫిజిక్ చాలా మారింది. బీస్ట్ అవతార్ కి మారాడు. మరింతగా అతడి రూపం ఇకపైనా మారుతుందనడంలో సందేహం లేదు.